నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 28 ఫిబ్రవరి 2026

పేజీలు 14

దోపిడీకి శరవేగంగా సిద్ధమవుతున్న

మేఘా టోల్ ప్లాజా..

- మేఘ ఖాతాకి సొమ్ము
- ప్రజల కళ్లల్లో దుమ్ము
- రోడ్డు నిర్మాణం అసంపూర్తి
- పరిహారం అపరిష్కృతం
- వనరుల దోపిడీ
- ప్రమాద మృతులు.. క్షతగాత్రులు..?
- కాలుష్యం బారిన గ్రామాలు
- జాతీయ ప్రాజెక్ట్ అంటూ అధికారుల ఉదాశీనత!

జాతీయ ప్రాజెక్ట్‌లు తమ ప్రాంతంలో వస్తే గ్రామాల రూపురేఖలు మారి... తమ తల రాతలు మారుతాయనుకుంటే మొదటికే మోసం జరుగుతోందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 16వ నంబర్ జాతీయ రహదారిపై వరగలి రహదారి కూడలి నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఒక జాతీయ రహదారి, నాయుడుపేట వద్ద మల్లాం కూడలి నుంచి కృష్ణపట్నం పోర్టుకు మరో జాతీయ రహదారి కేంద్రం మంజూరు చేసింది. రెండు రహదారులు అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల మీదుగా వెళుతుండడం విశేషం. ఈ రహదారుల నిర్మాణంతో తమకు మంచి రోజులు వస్తాయని భావించారు. అయితే రహదారులకు భూ సేకరణ నుంచి వనరుల సేకరణ వరకు అంతా ఇష్టా రాజ్యంగానే సాగుతున్నా అధికారులు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం అన్న కారణంతో ఉదాశీనంగా వ్యవహరిస్తూ నిర్వాసితులకు అన్యాయం జరుగుతున్నా ప్రాజెక్ట్‌లకే ప్రాధాన్యం ఇస్తూ ప్రజలను బాధితులుగా మిగుల్చుతున్నారన్న ఆరోపణలున్నాయి. గూడూరు, మేజర్‌న్యూస్

అధికారుల అలక్ష్యంతోనే మరో దోపిడీకి గుత్తేదారు సంస్థలు శర వేగంగా టోల్ ప్లాజా సిద్ధం చేస్తుం డడం నిదర్శనం. అయితే రహదారి నిర్మాణ పనులు 40 శాతం కూడ పూర్తి కాకుండానే దోపిడీకి అవస రమైన టోల్ ప్లాజా నిర్మాణం శరవే గంగా చేస్తుండడంపై సర్వత్రా విమ ర్శలు వ్యక్తం అవుతున్నాయి. వరగలి రహదారి-కృష్ణపట్నం పోర్టు (భారతమాల) నాయుడుపేట -కృష్ణ పట్నం పోర్టు(సాగరమాల) రహదారి నిర్మాణ గుత్తేదారు సంస్థలు మేఘ, అప్కోలు తమ ఇష్టారాజ్యంగా స్థానిక వనరుల దోపిడీ చేస్తూ ప్రజలను, ఆందోళనలను అధికార బలంతో అణగ దొక్కుతూ దూసుకు పోతున్నారు. రెం డు వేల కోట్ల రూపాలయ విలువైన ఈ రహదారుల నిర్మాణంలో పేదల నుంచి సేకరించిన భూములకు ఇంకా కొం దరికి పరిహారం

మిగతా 5లో..

టీటీడీకి రూ.కోటి విరాళం

తిరుమల మజోత్ న్యూస్, హైదరాబాద్ కు చెందిన రాచమల్లు వెంకట సుజిత అనే భక్తురాలు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టుకు శుక్రవారం రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

8 లో



తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం

పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహిద్దాం

- ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు జరగాలి
- విద్యార్థులను ఎలాంటి ఒత్తిడికి గురి చేయకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంచాలి
- మాల్ ప్రాక్టీస్ లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

5లో..

తీపెక్కనున్న చెరుకు

గిట్టుబాటు ధర లభిస్తుందన్న రైతన్నలు చెరుకు రైతుల కష్టాలను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే థామస్ ప్రభుత్వంపైనే చెరుకు రైతులు ఆశలు

వివరాలు 5లో

నియోజక వర్గాల పనులపై

జిల్లా కలెక్టర్ సమీక్ష

త్వరగా ప్రతిపాదనలు సిద్ధంగా చేసి పంపించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉన్న అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబం ధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అన్ని నియోజకవర్గాలు, జిల్లా కు సంబం ధించిన ప్రాధాన్యత పనులపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు, నగర పాలక సంస్థ కమీషనర్ మౌర్య, ఆర్ డి ఓ లు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి

మిగతా 2లో..

పీఈఎస్ వైద్య విద్యాసంస్థలో ఘనంగా 18వ స్నాతకోత్సవం

262 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు ఉత్తమ విద్యార్థిగా డా.వి.దుర్గాకు గోల్డ్ మెడల్

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పంలోని పీఈఎస్ ఐఎంఎస్ఆర్ లో 18వ స్నాతకోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించారు. విద్యాసంస్థ ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొనడంతో ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడలోని డాక్టర్. ఎన్టీఆర్ యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సస్ వైస్ చాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ హాజరై పట్టాలు అందజేశారు. కార్యక్రమానికి పీఈఎస్ఐఎంఎస్ఆర్ అసిస్టెంట్ మెడికల్ డైరెక్టర్ డా. భారత్ సురేష్ అధ్యక్షత వహించారు. వేదికపై డీన్ అండ్ ప్రిన్సిపల్ డా. హెచ్.ఆర్. కృష్ణారావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రహ్మణ్య ఎన్.కె., వైస్ ప్రిన్సిపల్ డా. వీఎస్సార్ ర్యాలి తదితరులు పాల్గొన్నారు. ముందుగా డీన్ డా. హెచ్.ఆర్. కృష్ణారావు స్వాగత ప్రసంగం చేస్తూ, సంస్థ విద్యా ప్రగతి, నాణ్యమైన వైద్య విద్య, రోగి కేంద్రిత సేవలు, పరిశోధనాభివృద్ధి మరియు సమాజ సేవలో సంస్థ సాధించిన విజయాలను వివరించారు. సమాజానికి సేవ చేసే నైపుణ్యంతో పాటు నైతిక విలువలతో కూడిన వైద్యులను తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. అధ్యక్ష ప్రసంగంలో డా. భారత్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య విద్యార్థుల నుంచి బాధ్యతగల వైద్యులుగా మారిన ప్రయాణం గొప్పదని అభినందించారు. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ వైద్య రంగాన్ని మారుస్తున్నప్పటికీ వైద్య వృత్తికి మూలం దయ, మానవత్వం, నైతికతేనని సూచించారు. జీవితాంతం నేర్చుకునే మనస్తత్వంతో సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టాభిషేకం అనేది కేవలం డిగ్రీ పొందడం మాత్రమే కాకుండా విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, త్యాగాలకు గుర్తింపని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంలో యువ వైద్యులు ముందుండాలని సూచించారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మానవత్వంతో కూడిన వైద్యుడి సేవకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 167 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు, 95 మంది పీజీ (ఎండీ/ఎంఎస్) విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం వైద్య ప్రమాణ స్వీకారం నిర్వహించగా, విద్యార్థులు అధికారికంగా వైద్య వృత్తిలోకి అడుగుపెట్టారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిగా డా. వి. దుర్గాకు గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. చివరగా మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రహ్మణ్య ఎన్.కె. కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ముఖ్య అతిథులు, యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, నిర్వాహక కమిటీ సభ్యులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. పీఈఎస్ వైద్య విద్యాసంస్థలో నిర్వహించిన ఈ పట్టాభిషేకోత్సవం వైద్య విద్యలో నాణ్యత, సేవా భావం, నైతిక విలువలకు సంస్థ కట్టుబాటును మరోసారి చాటిచెప్పింది.

జిల్లాలో నియోజకవర్గాల పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

పంపించాలని తెలిపారు. ఆర్ అండ్ బి ,ఇరిగేషన్, తుడా, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత గల పనులకు సంబంధించి రోడ్డు నిర్మాణ పనులు, ఇరిగేషన్ పెండింగ్ పనులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్ట్స్ ల భూసేకరణ, రైల్వే , జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు, తదితర దీర్ఘకాలిక పెండింగ్ పనులు వివరాలు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని త్వరితగతిన సిద్ధం చేసి పంపేలే చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఈ ఈ దేవిక, సి పి ఓ... కలెక్టరేట్ ఏవో ఎ ఓ, సెక్షన్ సూపర్నెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం మానవాళికి జీవన మార్గం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ధ్యానం మానవాళికి నిజమైన జీవన మార్గమని, మనసు ప్రశాంతతకు నూతన ఆలోచనతో విజయం సాధించాలంటే ధ్యానం అవసరమని ఆర్కే విద్యాసంస్థల చైర్మన్, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ తాతి రామకృష్ణారెడ్డి అన్నారు. కళ్యాణ్ డ్యామ్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో పిరమిడ్ ధ్యాన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ధ్యానం మహత్త్వాన్ని వివరిస్తూ ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. పిరమిడ్ ధ్యానం ద్వారా మనలోని ఆత్మశక్తిని మేల్కొల్పుకోవచ్చు. ఇది కేవలం ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాదు, శారీరక మానసిక ఆరోగ్యానికి గొప్ప ఔషధం అని పేర్కొన్నారు. ఇందులో ట్రైనీ పోలీస్ సిబ్బంది పాల్గొని సామూహిక ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ రమేష్, సీనియర్ పిరమిడ్ మాస్టర్ కనకరాజు, వంకి రెడ్డి జగదీశ్వర్ రెడ్డి సామూహిక ధ్యానంలో పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి శుభ బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతికి సత్కారం

సమాజంలో నైతిక ఆధ్యాత్మిక చింతన పెంపొందించండి - ఎస్సి వి.నాయుడు

పీఠాధిపతితో మాజీ ఎమ్మెల్యే ఎస్సివి

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్, శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వామీజీని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు నాయుడు ఘనంగా సత్కరించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానంద స్వామి పిలుపు మేరకు ఎస్సి వి నాయుడు పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశ్రమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఏప్రిల్ లో నిర్వహించే ఆశ్రమ వార్షికోత్సవాలు తదితర అంశాలపై చర్చించారు. శుభ బ్రహ్మ ఆశ్రమం చేపట్టే ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తామని ఎస్సి వి నాయుడు హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో నైతిక విలువలు పెంపొందించి, ఆధ్యాత్మిక చింతనతో సత్ప్రవర్తనతో ప్రతి వ్యక్తి నడుచుకునేలా చేసే గురుతర బాధ్యతలు ఆశ్రమ పీఠాధిపతులు తీసుకోవాలని, ధార్మిక ప్రచారాలు విస్తృతంగా నిర్వహించాలని ఎస్సి వి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొనత నేరి సర్పంచ్ బాలాజీ నాయుడు. తెలుగుదేశం నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఉమ్మడి జిల్లాల అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడిగా కుట్టి రాయాల్

చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షుడిగా కుట్టి రాయల్ (చేతన్) ను నియమించారు. ఈ మేరకు ఆంధ్ర రాష్ట్ర అల్లు అర్జున్ అభిమాన సంఘ అధ్యక్షుడు శివశంకరరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన అధ్యక్షుడు కుట్టి రాయల్ మాట్లాడుతూ, తమ అభిమాన నటుడు అల్లు అర్జున్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడతామని తెలిపారు. అభిమాన సంఘం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ అభిమాన సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్, నగర అధ్యక్షుడు చంటి,పృథ్విరాజ్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి

శివయ్యను దర్శించుకున్న పనబాక లక్ష్మి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శనివారం టీటీడీ బోర్డు మెంబర్ , మాజీ కేంద్ర మంత్రి, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొనబాక లక్ష్మి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు దర్శనంనకు విచ్చేశారు. వారికి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి. ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి, ప్రోటోకాల్ ఏపీఆర్ఓ శ్రీనివాసులు, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ వితరణ

తడ మేజర్ న్యూస్: మండల పరిధిలోని వాటంబేడు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలనందు సూళ్లూరుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల లో చదువుతున్న 33 మంది 10 వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహనిమిత్తం ఎగ్జామ్స్ పాడ్స్, లాంగ్ స్కేల్స్, పెన్స్, ఎరైజర్స్ , షారపెనర్స్, బిస్కెట్ పాకెట్స్ మరియు వాటర్ బాటిల్స్ ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడ మండలం ఎం ఇ ఒ – 1 కె. జె. వేములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సునంద, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ విజయ లక్ష్మి , సభ్యులు శ్రీ దశరథ రామి రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జనసేన ఆలోచనలను తీసుకెళ్లాలి

జనసేన జిల్లా కన్వీనర్ వేగుళ్ళ లీలా కృష్ణా

కుప్పం, మేజర్ న్యూస్: జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వ నమోదు "ఉద్యమి" కార్యక్రమం భాగంగా చిత్తూరు జిల్లా కన్వీనర్ వేగుళ్ళ లీలా కృష్ణా కుప్పం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సవంలా, పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రతి గ్రామం, ప్రతి వాడ, ప్రతి ఇంటికి జనసేన ఆలోచనలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సాధకలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా, పవన్ కళ్యాణ్ గారి దూరదృష్టి నాయకత్వాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ బి.వి. నరేష్ మాట్లాడుతూ, జన సైనికులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కుప్పం నియోజకవర్గ జనసేన ఎల్లప్పుడూ పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరసావహించి ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటుందని, మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు నాయకత్వం అత్యంత సజావుగా, సమన్వయంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ చిన్నారి పూర్విక కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక సంస్థలు, ప్రజలు చిన్నారి ప్రాణాల కోసం అండగా నిలిచారు. ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ఎఫ్ఐ రవీంద్ర బృందం గత వారం రోజులు నుంచి కళాశాల, తిరుపతి నగరంలో ప్రతి షాపు డోర్ టు డోర్ తిరిగి సుమారు లక్షా, 150 రూపాయలను వసూలు చేశారు. వసూళ్లు ద్వారా అందిన మొత్తాన్ని శుక్రవారం పూర్విక కుటుంబానికి ఆ సొమ్మును అందజేసి ధైర్యం చెప్పారు. ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో అందజేసి మానవత్వం చాటుకోవడం గొప్ప విషయమని తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవిత్ర అక్బర్ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో మనిషికి మనిషిగా అండగా నిలవడం గొప్ప విషయమని, విద్యార్థులు మానవత్వం చాటడం గొప్ప విషయం అని ఇలాంటి విప్పత్తు సమయంలో సేవలో బాధ్యతగా నిలవడం సంతోషకరమని తెలిపారు.

మహా కుంభాభిషేకంలో పాల్గొన్న పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు

గుడుపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని, అగరం పంచాయితీ, తోడేలుగట్టు గ్రామంలో ఉన్న శ్రీ కుంటిగంగమ్మ దేవాలయం వారి మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని భక్తిశ్రద్ధలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకలో గ్రామ ప్రజలతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా, ఆధ్యాత్మికంగా అనిపించిందని డాక్టర్ సురేష్ బాబు అన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కోసం దేవుడి దగ్గర కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రొ.నరసింహకు సన్మానం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ఎస్వియూ వైరాలకి విభాగ అధ్యక్షులు ఆచార్య జి.నరసింహను ఏపీ స్టూడెంట్ జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయన నేషనల్ ఎన్వీనార్ మెంటల్, సైన్స్ అకాడమీ పెలోసిఫ్ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆచార్య జి.నరసింహాను జేఏసీ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్ శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఎస్వియూ జేఏసీ అధ్యక్షులు నిఖిల్, ఉపాధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి మోలాలి భాషా, కార్యకర్తలు సుజయ్, నాగార్జున, అంజి పాల్గొన్నారు.

ఏపీఆర్ సెట్‌లో ఎస్.నరేంద్రకు ప్రథమస్థానం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఏపీ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్డీ ప్రవేశాల కొరకు నిర్వహించిన ఏపీ ఆర్ సెట్-2025లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నందు ఎస్వియూ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఎస్ నరేంద్ర ప్రథమస్థానం సాధించారు. అనంతపురం జిల్లా లోని మారుమూల ఉరవకొండ మండలం లోని వై.రామాపురం గ్రామం నుండి ఎస్వీయూలో పిజి విద్యను అభ్యసిస్తూ ఒక వైపు తన చదువు మరోవైపు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు, అధ్యాపకులు, విద్యార్థి నాయకులు అభినందనలు తెలిపారు.

వైకాపా నేత కొత్త పాటి శ్రీనివాసులు రెడ్డికి ఘన సన్మానం

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫారం జాయింట్ సెక్రెటరీగా కొత్త పాటి శ్రీనివాస్ రెడ్డి నియమించారు. శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాసులు రెడ్డిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొని నూతన పదవి బాధ్యత చేపట్టిన కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తిరుపతి శ్రీకాళహస్తి పార్లమెంటు పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, ఉత్తరాజీ శరవణ కుమార్ , శ్రీవారి సురేష్, తీగల చిన్న, మాతయ్య, మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యం రాయల్, పటాన్ ఫరీద్, శివ కుమార్ యాదవ్, చందర్ రాజు, పెరుమాళ్ చౌదరి, కామి వెంకటేశ్వర్లు, గఫూర్, దూదాకుల సంఘం అధ్యక్షుడు బాబు, జూమ్లేష, గుణ,జీవీకే రెడ్డి, కుమార్, సునీత సింగ్, హిమబిందు, సుధాకర్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, యోగ, జయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏపీఎన్జీజీవో పలమనేరు తాలూకా అధ్యక్షులు ఆనందబాబు ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి మండలం పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం కార్యవర్గ ఎన్నికలు నిర్వహించబడినవి. అధ్యక్షులుగా కె.శ్రీనివాస ప్రసాద్, ఉపాధ్యక్షులుగా సి. యస్ రూపాదేవి, ప్రధాన కార్యదర్శిగా సి.ప్రభుదాస్, కోశాధికారిగా ఎం. రాము, సంయుక్త కార్యదర్శిగా ఇ.గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారుల సమస్యల పరిష్కారానికి సంఘం తరపున కృషి చేస్తామని తెలిపారు. అధికారుల హక్కులు, సంక్షేమం, సేవా భద్రత కోసం సంఘం ఐక్యతతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి సి. ప్రభుదాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు మాతృ శాఖ నుండి కాకుండా అనేక ఇతర శాఖల నుండి అదనపు పనులు అప్పగిస్తూ, అదే సమయంలో మెమోలు కూడా జారీ చేయడం గర్హనీయమని అన్నారు. అధికారులపై అనవసర ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఏపీఎన్జీజీవో అధ్యక్షులు ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సంఘం విధులు, బాధ్యతలు , సంఘ బలోపేతం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉందాం : ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు, మేజర్‌న్యూస్: కూటమికి అండగా నిలిచిన మత్స్యకార గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అసెంబ్లీ వేదిక మాట్లాడుతూ మత్సకారులకు భరోసాగా కూటమి ప్రభుత్వం 20 వేలు అందిస్తుందని పేర్కొంటూ ఆయా గ్రామాలు కూటిమి ఏవిధంగా అండగా నిలిచింది వివరించారు. నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు, కోట, వాకాడు మండలాల్లోని మత్స్యకార గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ప్రధానంగా కోట మండలం కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి, గోవిందపల్లి పట్టపుపాలెంలో వర్షాకాలం భాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నందున ఆర్‌అండ్‌బి రహదారిపై ఉన్న కాజ్‌వే స్థానంలో వంతెన మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి మార్గంలో 5 గ్రామాలను కలుపుతూ కాజ్ వే ఉందని, వర్షాకాలంలో తుఫానులు వచ్చినపుడు స్వర్ణముఖి నది, చల్ల కాలువ మరియు మామిడి కాలువల ద్వారా వచ్చే నీరు ఈ కాజ్ వే పై ప్రవహిస్తాయని తెలిపారు. వరదలు వచ్చినపుడల్లా ఈ గ్రామాలకు రాకపోకలు 10 రోజులు పూర్తిగా నిలిచిపోవడం వలన స్థానిక ప్రజలు అవస్థలు వివరించారు. చదువుకునే పిల్లలు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి ఉంటుందని వైద్యం కూడా సరిగా అందక చాలా మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. గతంలో తాను శాసన సభ్యులుగా ఉన్నపుడు దీని విషయమై ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి వంతెన నిర్మాణం కొరకు అంచనాలు తయారు చేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అయితే ప్రజల సంక్షేమం పట్టని గత ప్రభుత్వం ఆ గ్రామం గురించి పట్టించుకోలేదని అన్నారు. ఆ బ్రిడ్జ్ నిర్మాణంకు దాదాపుగా రూ.6 కోట్ల నిధులు అవసరం అవతాయని పేర్కొన్నారు. ఆ వంతెన నిర్మిస్తే ఆ గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి ఈ విషయంను పరిగణలోకి తీసుకుని మత్స్యకార గ్రామ ప్రజల సౌకర్యం కోసం వంతెన ఏర్పాటు చేసి ఆదుకోవలసినదిగా కోరారు.

ప్రకృతిని కాపాడటంలో విద్యార్థుల పాత్ర కీలకం

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కుప్పం, మేజర్‌న్యూస్: ప్రకృతి కాపాడటంలో విద్యార్థుల పాత్ర కీలకమని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహాలు, వ్యాపార సంస్థలు

మరియు పరిశ్రమల నుంచి వెలువడుతున్న చెత్తను మూడు ప్రధాన రకాలుగా వర్గీకరించి వాటి నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తడి చెత్త (వెట్ వేస్ట్) -- వంటింటి మిగులు పదార్థాలు, కూరగాయలు, పండ్ల తొక్కలు వంటి అవశేషాలు. పొడి చెత్త (డ్రై వేస్ట్) -- ప్లాస్టిక్, కాగితం, లోహం, గాజు వంటి పునర్వినియోగపరచదగిన పదార్థాలు. హానికర చెత్త (హాజర్డస్ వేస్ట్) -- బ్యాటరీలు, రసాయనాలు, ఔషధ అవశేషాలు వంటి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం తప్పనిసరి అని విద్యార్థులకు తెలియపరిచారు. చెత్త వేరు చేయని పక్షంలో జరిమానాలు విధించనున్నామని హెచ్చరించారు. అలాగే తడి చెత్తను కంపోస్టింగ్ కేంద్రాలకు తరలించి ఎరువుగా తయారు చేయడం, పొడి చెత్తను రీసైక్లింగ్ యూనిట్లకు పంపించడం జరుగుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో పౌరుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు. కుక్క మునిసిపాలిటీని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్వి గ్రూప్స్ అధినేత బి.ఎం దయానిధి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిరాం వృద్ధాశ్రమంలో అన్నదానం

గూడూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని ఓం శ్రీ సాయి రాం చారిటీస్ వృద్ధాశ్రమంలో పేపళ్ల సుబ్బమ్మ జ్ఞాపకార్థం మనుమడు అమరయ్య నాయుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సుబ్బమ్మ 12వ వర్ధంతి సందర్భంగా ఓం శ్రీ సాయి రాం చారిటీస్ వృద్ధాశమం నందు వృద్ధులకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ కంఠి రామ్మోహన రావు, అమరావతి హాస్పిటల్ డాక్టర్ రమణయ్య దంపతులు, కెవి హాస్పిటల్ డాక్టర్ త్రివిక్రమ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ అమరయ్య నాయుడు సహకారంతో గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని వారిని ఆదర్శంగా తీసుకొని మరికొందరు ముందుకు వచ్చి పదిమందికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు, మంగళపూర్ గోపాల్ , మల్లికార్జున నాయుడు, ప్రసాద్, సురేష్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

హాస్టళ్లల్లో జరుగుతున్న శానిటరీ పనులను పరిశీలించిన ఈ ఈ

బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్ నిధులతో బైరెడ్డిపల్లి యస్సీ, బీసీ బాలుర వసతి గృహాల్లో చేపడుతున్న కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఆర్ డబ్లూ యస్, యస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు ఆయన పలు సూచనలు చేశారు. నిర్మాణాలను పూర్తిస్థాయిలో చేపట్టి త్వరగా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్ డబ్ల్యూ యస్ ఉ యస్ పలమనేరు డివిజనల్ ఇంజనీర్ గురు రాజారెడ్డి, ఏఈ అజయ్ శ్రీ చరణ్, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ సురేష్ బాబు పాల్గొన్నారు

రేణిగుంటలో పాల కేంద్రాలపై ఆకస్మిక దాడులు

- కలుషితం తేలితే కఠిన చర్యలు తప్పవు
: ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్
- విడిపాలు శాంపిల్స్ సేకరణ

రేణిగుంట మేజర్‌న్యూస్: రేణిగుంట పట్టణంలోని పాల డిపోలో శుక్రవారం ఆహార భద్రతా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వివిధ డెయిరీ పాల సేకరణ కేంద్రాల్లో పాలు, పాల ఉత్పత్తుల నమూనాలను (విడిపాలు శాంపిల్స్) సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ తెలిపారు. రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ వీరపాండ్యన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులుగా పాల కేంద్రాలపై ప్రత్యేక దాడులు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. రాజమండ్రి ఘటనల వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. తిరుపతి, రేణిగుంట ప్రాంతాల్లో డెయిరీ పాల కేంద్రాలు, చిల్లింగ్ సెంటర్లు, పంపిణీ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతుల నుంచి సేకరించే పాలలో కలుషితం ఉన్నదేమో తెలుసుకునేందుకు మొదట పంపిణీ కేంద్రాల వద్ద నమూనాలు సేకరిస్తున్నామని తెలిపారు. సూక్ష్మ స్థాయిలో ఉన్న కల్తీ పదార్థాలు కూడా ఈ పరీక్షల్లో గుర్తించబడతాయని చెప్పారు. కలుషితం తేలితే కఠిన చర్యలు పరీక్షల్లో కలుషితం తేలితే సంబంధిత కేంద్రాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మొదటి దశలో పంపిణీ కేంద్రాలపై తనిఖీలు పూర్తిచేసిన తర్వాత గ్రామాల స్థాయికి వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. పాలు సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లలో పరిశుభ్రత ప్రమాణాలపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రధాన లక్ష్యం అన్నారు. పాలలో కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా కఠినంగా వ్యవహరిస్తాం అని ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ స్పష్టం చేశారు.

పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు... సమయానికి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలి

మహిళలు, బాలలు, పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి అలసత్వానికి తావులేదు

సైబర్ నేరాలు, గాంజా నియంత్రణలో "జీరో టోలరెన్స్" విధానం

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ పిట్ ఎన్‌డిపిఎస్ యాక్ట్ క్రింద చర్యలు

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సమగ్ర నేర సమీక్ష సమావేశం

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు జిల్లాస్థాయి పోలీసు అధికారులతో సమగ్ర నేరసమీక్ష (క్రైమ్‌రివ్యూ) సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన వివిధ నేరాలపై సవివరంగా సమీక్షించి, దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికలు, బాలలపై నేరాలు, పోక్సో కేసులు, సైబర్ నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, హత్యలు, దోపిడీలు, చోరీలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రీవెన్స్ పిటిషన్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, అరెస్టుల స్థితి, సాక్ష్యాధారాల సేకరణ, ఫోరెన్సిక్ నివేదికలు, చార్జ్‌షీట్ల దాఖలు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, న్యాయస్థానాలలో సమయానికి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు బాలలపై జరిగే నేరాలపై ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని స్పష్టం చేశారు. మిస్సింగ్ కేసుల విషయంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా, వెంటనే కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలన్నారు. బాలిక మిస్సింగ్ కేసులలో వయస్సు వంటి అనవసర ప్రశ్నలు అడగకుండా, ముందుగా కేసు నమోదు చేయాలని, పాత నాన్-ట్రేసబుల్ కేసులను డీఎస్పీలు ప్రత్యేక దృష్టితో ట్రేస్ చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నేరాలు సంఘవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేదిలేదని, యువత జీవితాలను నాశనం చేసే ఈ తరహా నేరాలపై జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగావ్యవహరిస్తుందన్నారు. అవసరమైతే పిఐటిఎన్‌డిపిఎస్‌యాక్ట్, పీడీయాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగించి నిందితులకు జైలుశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. గాంజా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి "జీరో టోలరెన్స్" విధానాన్ని అమలు చేయాలని, లా అండ్ ఆర్డర్, రౌడీయిజం, ప్రాపర్టీ అఫెన్సెస్, బాడీలీ అఫెన్సెస్ అంశాలలో క్రైమ్ రేటు తగ్గించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు డీఎస్పీ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు, బస్సులు, లారీలు వంటి భారీ వాహనాల విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. రౌడీషీటర్లను కేవలం పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి పంపకుండా, వారి కదలికలపై ఖచ్చితమైన మానిటరింగ్ ఉండాలని, బీట్ కానిస్టేబుల్ వ్యవస్థ బలోపేతం చేయాలని, నైట్‌బీట్ విధులపై పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవసరమైతే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పీజీఆర్‌ఎస్‌లో వచ్చే పిటిషన్లను వెంటనే పరిశీలించి, సంబంధిత ఎస్ఐ/సీఐ/డీఎస్పీ స్థాయిలో బాధ్యత నిర్ధారించుకుని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచార సేకరణ, లీగల్ అంశాలపై అవగాహన, బందోబస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన తిరుమల శ్రీవారి వైకుంఠఏకాదశి, రథసప్తమి, శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. భారీ భక్తజన సందోహం మధ్య సమన్వయంతో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించినందుకు వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం పోలీస్ అధికారుల ప్రధాన కర్తవ్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు, రవిమనోహర్ ఆచారి (శాంతిభద్రతలు), ఐ.రామకృష్ణ (తిరుమల), నాగభూషణరావు (నేరవిభాగం), శ్రీనివాసులు, ఎస్బి డిఎస్పీ వెంకట్‌నారాయణ, సబ్‌డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్

అమరావతిలో జరిగిన ఇండియా సౌత్ జోన్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ పాల్గొన్న పిసి రాఘవులు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మకంగా జరిగిన రెండవ ఆలిండియా సౌత్ జోన్ టి-20 క్రికెట్ టోర్నమెంట్‌లో టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ డి.రాఘవులు (పిసి 4561) బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డును అందుకున్నాడు. ఈ టోర్నమెంట్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 141 (69) సాధించి మరో అవార్డును పొందాడు. ఈ అవార్డులను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్త చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులు సాధించిన రాఘవులుకు శుక్రవారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. రాఘవులుని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అభినందించారు. ఇంకా ఎఎస్పీ జె.కులశేఖర్, డీఎస్పీలు వీ.శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్, ఆర్ఐ సాయి గిరిధర్, సీఐ ఎస్.ఖాదర్‌భాషా, ఎస్ఐ రఫీలతో పాటు ఆర్ఎస్ఐలు అభినందనలు వ్యక్తం చేశారు.

ఏపీఎడ్ సెట్-2026కు దరఖాస్తుల గడువు పొడిగింపు

కుప్పం, మేజర్‌న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ ఎడ్సెట్-2026కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసు కొనుటకు మార్చి 19 వరకు గడువు పొడిగిం చినట్లు ఎడ్‌సెట్ కన్వీనర్, ద్రవిడ విశ్వ విద్యాలయ విద్యాశాఖ ఆచార్య శ్రీనివాస్ కుమార్ తెలిపారు. అపరాధ రుసుముతో ఏప్రిల్ 4వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 4వ తేదీన ప్రవేశపరీక్ష ఉంటుందని, వివరాలకు https://cets.apsche.org.ap.gov.in వెబ్‌సైట్‌ను చూడవలసినదిగా సూచించారు.

ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న పేట సిఐ

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ విధి నిర్వాహణలో బాగంగా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో జరిగిన వైసుంఠ ఏకాదశి, రథసప్తమి, మహాశివరాత్రి ఉత్సవాలలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులను సక్రమంగా నిర్వహించిన సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ కి జిల్లా క్రైమ్ మీటింగ్ అనంతరం తిరుపతి జిల్లా ఎస్పి చేతుల మీదుగా ప్రసంసా పత్రం అందుకోవడం జరిగింది.

ఈ పల్లె ప్రయాణం ప్రమాదకరం... గ్రామస్థులకు తప్పని ఇక్కట్లు

ఓవైపు కంకర తేలిన రోడ్డు.... మరోవైపు గుంతల రోడ్డు

పెనుమూరు, మేజర్‌న్యూస్: ఓ వైపు కంకర తేలిన రోడ్లు.. మరో వైపు గుంతల రోడ్లు.. పెనుమూరు నుండి ఏ దారిలో వెళ్లినా రోడ్ల పరిస్థితి ఇంతే. పల్లెకు వెళ్లే దారులన్నీ ప్రమాదకరంగా మారాయి. ఇటీవలే కురిసినవర్షానికి మరింత అధ్వానంగా తయారయ్యాయి. పెనుమూరు మండలంలోని తాటిమగులపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఎర్రమట్టి పల్లి గ్రామంరహదారి మరింత అద్వానంగా తయారయింది. మండల కేంద్రం నుండి ఎర్రమట్టి పల్లి గ్రామం వరకు సుమారు 5 కిలోమీటర్ల వరకు కంకర తేలిన రోడ్లతో ద్విచక్ర వాహనదారుల ఈ గ్రామానికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అంటూ నిర్వహించినా ఈ రోడ్ల దుస్థితి మారలేదు. గతుకుల రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఇవే రోడ్లపై నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు వెళ్తున్నా వాటి మరమ్మతులు మాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామాల రోడ్లు దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి దెబ్బతిని ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నోసార్లు కిందపడి గాయాలయ్యాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు స్పందన కార్యక్రమంలో ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చామని, పత్రికలలో నెలకొకసారి రోడ్ల గురించి కథనాలు వస్తున్నా స్పందన లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో బీటీ రోడ్డు మొదలుకొని పలు రోడ్లు అస్తవ్యస్తంగా గుంతలపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పాలకులు,సంబంధిత అధికారులు పట్టించుకోవలసిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అత్యవసరంలోనూ అంతే.. అత్యవసర పరిస్థితుల్లోను 108 వాహనాలు సైతం అటువైపు తొంగిచూడడమే లేదు. దీంతో ప్రధాన రహదారి వరకు ఎలాగోలా నానా తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొంది. కనీసం 104 వాహనాలు కూడా అటుగా వెళ్లేందుకు సాహసించడం లేదు. దీంతో ప్రజల బాధలను ఆసరాగా చేసుకున్న ఆటోలు, తదితరల వాహనదారులు అధిక నగదు వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ చేసేదేమిలేక తప్పనిసరి పరిస్థితుల్లో అడిగినంత ఇవ్వక తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆలోచింపజేసిన అమ్మ చెప్పిన బొమ్మ నాటకం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పద్మావతి మహిళా వర్సిటీ సంగీత, నృత్య, ఫైన్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రదర్శించిన "అమ్మ చెప్పిన నాటకం" ప్రేక్షకులను ఆలోచింపజేస్తూ భావోద్వేగాన్ని కలిగిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం పీఎం-ఉషా పథకం కింద నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.ఉషా, సామాజిక శాస్త్రాల డీన్, పీఎం-ఉషా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.వాణి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాత్మక వ్యక్తీకరణతో పాటు సామాజిక చింతనను సమన్వయం చేసింది. తెరపడిన తర్వాత కూడా ఆలోచనల్లో మిగిలిపోయేలా నాటక కథనం మలచబడింది. జ్యోతిరాజ్ బీసెట్టి రచయిత్రిగా, వెంకట్ గోవాడ దర్శకత్వంలో రూపొందిన ఈ నాటకం భిన్న లింగ గుర్తింపులు కలిగిన వ్యక్తులు సమాజంలో ఎదుర్కొనే వివక్ష, అవమానాలు, గౌరవం కోసం చేసే పోరాటం, స్వీయవ్యక్తీకరణ హక్కు కోసం సాగించే ప్రయాణాన్ని హృదయానికి హత్తుకునేలా చిత్రించింది. సామాజికంగా బలపడిన మూస ధోరణులను సవాల్ చేస్తూ, సహానుభూతి సమగ్రత వైపు ప్రేక్షకులను ఆలోచింపజేసింది. పాఠ్యపుస్తకాలు అందించలేని భావోద్వేగ అనుభూతిని నాటకం అందించగలదు. ప్రత్యక్ష ప్రదర్శనలో వ్యక్తమయ్యే మానవీయ స్పందనలు ప్రేక్షకుల మనసులను తాకుతాయి. అన్యాయంపై ప్రశ్నించే పాత్రలు, మౌనాన్ని ఛేదించే క్షణాలు, మనసు విప్పే సంభాషణలుఇవన్నీ కేవలం వీక్షణం కాదు, అనుభవంగా మారాయి. విద్యాసంస్థల్లో నాటక ప్రదర్శనలు అవగాహన పెంపొందించడంలో, చర్చలకు దారితీయడంలో, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ నాటకం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో సంగీత, నృత్య, ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి ఆర్.ఎన్.ఎస్. శైలేశ్వరి, డా. యు.హిమబ పాల్గొన్నారు.

తీపెక్కనున్న చెరుకు... గిట్టుబాటు ధర లభిస్తుందన్న రైతన్నలు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: జిల్లాలో చెరుకు రైతుల్లో ఆశలుచిగురుస్తున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఇప్పటి ధరల కన్నా ఎక్కువగా అందుతాయని ఆశిస్తున్నారు. ఎందుకంటే తమిళనాడులో చిత్తూరు జిల్లాలో ఇచ్చే ధరల కన్నా ఎక్కువగా ఇస్తున్నారు. ఆంధ్రాలో టన్నుకు రూ.3290 ఇస్తుంటే తమిళనాడులో రూ.3699 ఇస్తూ ప్రోత్సాహంగా టన్నుకు రూ.4,500 కూడా ఇస్తున్నారు. చిత్తూరు జిల్లాకు తమిళనాడు సరిహద్దు ప్రాంతమే. అందులో గంగాధర నెల్లూరు నియోజక వర్గపు మండలాలు తమిళనాడుకు పక్కనే ఉన్నాయి. గంగాధర నెల్లూరు నియోజకవర్గం శ్రీరంగరాజుపురం మండలం నెలవాయిలోషుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఇక్కడికి ఈ జిల్లా రైతులు ప్రధానంగా చెరుకును తరలిస్తారు. ఈ జిల్లాలో చెరుకుపంట 12142 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో జీడీనెల్లూరు నియోజకవర్గ మండలాలలోనే 7920 ఎకరాల్లో 2500 మంది రైతులు చెరుకును సాగు చేస్తున్నారు. తమిళనాడులో అధిక ధరలతో పాటు ప్రోత్సాహాలు ఇవ్వడంతో అక్కడి రైతులకుమేలు చేకూరుతోంది. జిల్లాలోని రైతులు ఆంధ్రాలో నష్టపోతున్నారు.

చంద్రబాబు ప్రభుత్వం పైనే ఆశలు... జిల్లాలోని చెరుకు రైతులకు చంద్రబాబు ప్రభుత్వం పైనే ఆశలు చిగురుస్తున్నాయి. జిల్లాలోని రైతులు ప్రధానంగా చెరుకుపంటపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా చెరుకుకు గిట్టుబాటు ధరలేకపోవడంతో చేరుకు రైతులు నష్టాలను చవిచూసేవారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చెరుకు రైతులను ఆదుకుంటారని, చెరుకురైతులకు న్యాయం చేస్తారని పలువురు రైతులు ఎదురుచూస్తున్నారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యే థామస్ ఏం ప్రస్తావించారంటే

తమిళనాడు ప్రభుత్వ తరహాలో చెరుకు రైతులకు ప్రోత్సాహంగా ధర ఇచ్చి ఆంధ్ర రైతులను, రైతాంగానికి

న్యాయం చేయాలి. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తమిళనాడు సరిహద్దులో ఉంది. జిల్లాలో ప్రధానంగా రెండవ పంటగా మామిడి, చెరుకును సాగు చేస్తున్నారు. జీడీ.నెల్లూరు నియోజకవర్గంలోనే 3188 హెక్టారులలో చెరుకు సాగుచేస్తున్నారు. మా నియోజకవర్గంలో ఒకే షుగర్ ఫ్యాక్టరీ ఉంది. డిసెంబర్ నెల నుంచి మార్చి వరకు ఫ్యాక్టరీ బిజీ. ఈ నియోజక వర్గంలోని 2500 మంది చెరుకు రైతులు ఉన్నారు. పక్కనే ఉన్న తమిళనాడు ప్రభుత్వం ప్రోత్సాహంగా రూ.350 టన్నుకు ఇస్తోంది. తమిళనాడులోని తిరువల్లూరు జిల్లాలో ఉన్న ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీ లు టన్నుకు రూ 4500 వరకు ఇస్తున్నారు. పక్కనే ఉన్న ఆంధ్ర వాళ్ళు ధరలను పోల్చుకుంటున్నారు. చెరుకు కొట్టే కూలీలకు నవంబరు, డిసెంబర్ నెలలో రోజుకు రూ 600 నుంచి 700 వరకు ఇవ్వాలి. జనవరి నెల నుంచి రోజుకు చెరుకు పంట కొట్టేందుకు కూలీకి రూ.1200 నుంచి 1400 వరకు రైతులు చెల్లిస్తున్నారు. దీంతో ఆంధ్ర చెరుకు రైతులు నష్టపోతున్నారు. సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి తమిళనాడు తరహాలో చిల్లింపులు ఇచ్చి ఆంధ్ర రైతులను ఆదుకోవాలని ఈనెల 18న జరిగిన అసెంబ్లీ సమావేశంలో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ప్రస్తావించారు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ చెరుకు రైతుల సమస్యలు గురించి అసెంబ్లీలో ఈనెల 18న ప్రస్తావించి, తమిళనాడు ప్రభుత్వ ధరలు, ప్రోత్సాహకాలు, ఆంధ్రాలో ఇస్తున్న ధరలు ప్రోత్సాహాలు ఇవ్వకపోవడంపై అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లారు. చెరుకు రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుకు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలోని చెరుకు రైతులకు ఆశలు చిగురించి నట్లే.

181 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:

ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన హిస్టరీ-1, బోటనీ-1, హిస్టరీ పేపర్-1 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఆర్ఐఓ జి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జనరల్, ఒకేషనల్ గ్రూపులకు సంబంధించి 181 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా 79 పరీక్ష కేంద్రాలలో జరిగిన జనరల్ పరీక్షకు 804 మందికి గాను 725 మంది హాజరయ్యారని తెలిపారు. అలాగే ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు 14 పరీక్ష కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 1342 మందికి గాను 1240 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. ప్రతిపక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో నిరంతర పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ రాజసం

పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో టీటీడీ పరిధిలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా నాల్గవ రోజు ఉదయం స్వామి వారు రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై పుర వీధులలో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

దోపిడీకి శరవేగంగా సిద్ధమవుతున్న మేఘ టోల్‌ప్లాజా

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేదంటే అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని కోర్టులు తీర్పులు ఇస్తున్నా ప్రభుత్వం అవసరాలకు తీసుకుంటున్నాం అసలు పరిహారం ఏందన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. రహదారుల నిర్మాణానికి అడ్డంకులు రాకుండా చూసే అధికారులు సామాన్య ప్రజలకు పరిహారం విషయంలో పట్టుదలకు పోతుండడంతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రహదారుల నిర్మాణంతో చిల్లకూరు, కోట, నాయుడుపేట మండలాల్లో ముంపు సమస్యతో రోడ్డు నిర్మాణాలు ప్రారంభమైన రెండు సంవత్సరాల్లోనే ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడినా ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ముందుకు పోతుండడంతో భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవని ఆయా గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. రహదారుల నిర్మాణంలో నిబంధనలు తుంగలో తొక్కి సహజవనరులను దోచుకుంటున్నా అడిగే నాధుడు లేరంటే అతిశయోక్తి కాదు. రహదారులనిర్మాణానికి గ్రావెల్, ఇతర వనరులు దోపిడీ చేస్తున్నా అధికారులు చేష్టలుడినట్లు చూస్తున్నారు. నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలకు పలు గ్రామాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని వందల కోట్ల పనులు చేస్తున్నా ఆయా గ్రామాలకు పన్నులు రూపేణ ఎటువంటి ఉపయోగం లేక పోగా ప్రజలకు తాగునీళ్లు లేకున్నా చుట్టు పక్కల ఉన్న వనరులు ఖాళీ చేస్తూ తమ సిబ్బంది అవసరాలకు వినియోగిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉంటూ కోట్ల రూపాయల పనులు చేస్తున్నా ఆ గ్రామాల్లో సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) నిధులు కేటాయించి కార్యకలాపాలు చేసిన పాపాన పోలేదంటే అధికారులు ఏవిధంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది సామాన్యులను నడ్డి విరిచి వసూలు చేసేందుకు అన్ని అధికార దర్పాలు ప్రదర్శించే వీళ్లు వీరి వద్ద పిల్లమాదిరాగా మారుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారు వాహనాల కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంభవించడం, క్షతగాత్రులుగా మారడం సర్వ సాదారణమే అన్న విధంగా వీరి వ్యవహార శైలి ఉంటుందన్న ఆరోపణలు ఉన్నాయి. సంస్థ ప్రతినిధులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులు నల్ల అద్దాల ఎసి వాహనాల్లో నుంచి రహదారులు చూడడం కాకుండా పరిసర గ్రామాల ప్రజలు వీరి వాహనాల కారణంగా పడుతున్న బాధలు, వెతలు పరిశీలిస్తే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. రహదారి నిర్మాణ వామనాల కారణంగా గ్రామీణ రహదారులు చిద్రమై పోతున్నా నిర్లక్ష్యమే సమాధానం. అధికారులు కూడ జాతీయ ప్రాధాన్యం అంటూ నిర్లక్ష్య సమాదానం తప్ప వాహనదారులు ప్రజలు పడుతున్న బాధలకు పరిష్కారం చూడరు. రహదారుల నిర్మాణం పూర్తయ్యే వరకు ఇలా బాధలు పడాల్సిందేనని పరోక్షంగా చెప్పకనే చెపుతుంటారు. దోపిడీకి (టోల్ ప్లాజా)సిద్ధం చేస్తున్నంతలో కొంతైనా నిర్మాణ బాధితులు పరిసర గ్రామాల్లో కాలుష్యం కారణంగా అనారోగ్యం బారిన పడిన వారి గురించి గుత్తేదారులు, అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇకనైనా ఎన్‌హెచ్ఎఐ అధికారులు, జిల్లా అధికారులు బాధితుల కోణంలో ఆలోచించి సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహిద్దాం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మార్చిలో ప్రారంభమయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలపై శుక్రవారం కచ్చపి ఆడిటోరియంలో ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

మాల్ ప్రాక్టీస్ లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో చీఫ్‌సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సంబంధిత సిబ్బంది ఎవరూ కూడా మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. "క్వాలిటీరిజల్ట్ మాత్రమే మన లక్ష్యమని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మార్చి 16నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్‌పరీక్షలను పారదర్శకంగా, క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఉత్తీర్ణతశాతం పెరగడమే లక్ష్యం కాదని, నైపుణ్యంతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించడం విద్యావ్యవస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

మెరుగైన ఫలితాలు సాధిస్తాం : డీఈఓ... ఈ ఏడాదిలో "100 డేస్ యాక్షన్ ప్లాన్"ను మరింత సమర్థవంతంగా అమలు చేసి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి హాస్టళ్లలో చేర్పించి ప్రత్యేక బోధన అందిస్తున్నామని డీఈఓ కేవియన్‌కుమార్ తెలిపారు. ఈ చర్యల ఫలితంగా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 10వతరగతి విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ నింపే విధానం, పరీక్ష రాయాల్సిన పద్ధతి, పాటించాల్సిన జాగ్రత్తలపై సమగ్ర శిక్షణ ఇచ్చి పరీక్షా కేంద్రాలకు పంపాలన్నారు.

పరీక్షలకు 33 వేలు మంది, 179 కేంద్రాలు ఏర్పాటు

జిల్లాలో పది పరీక్షలకు సుమారు 33,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, జిల్లావ్యాప్తంగా 39 మండలాల్లో 179పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గతసంవత్సరం గణితం, ఫిజికల్ సైన్స్ విషయాలలో కొంత వెనుకబాటుతనం ఉన్నప్పటికీ, నాణ్యమైన ఫలితాల వలన రాష్ట్ర స్థాయిలో 19వ ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు.

ప్రధానోపాధ్యాయులతో సమగ్ర సమీక్ష.... 10వ తరగతి పరీక్షల నిర్వహణతో పాటు జిఎఫ్ఎల్ఎన్ పరీక్షలు, టీఐఎస్ డేటా నిర్ధారణ వంటి విద్యాసంబంధిత అంశాలపై ప్రధానోపాధ్యా యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిన్.కుమార్, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త గౌరీశంకర్‌రావు, తిరుపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి భరత్, ట్రైబల్‌వెల్ఫేర్ అధికారి సోము రాజు, డివిజనల్ విద్యాశాఖాధికారులు ఇందిరా దేవి, సనత్ కుమార్, మహేశ్వరయ్య, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ సుధ, మండల విద్యాశాఖాధికారులు బాలాజీ, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో సైన్స్ ప్రదర్శన

తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పద్మావతి మహిళా

వర్సిటీలో జాతీయసైన్స్ దినోత్సవం వేడుకను పురస్కరించుకొని శుక్రవారం స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనను మహిళ వర్సిటీ విసి ప్రో.వి.ఉమ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సైన్సును పరిశోధనలకే పరిమితం కాకుండా ముందుకు తీసుకురావాలని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయటానికి ప్రయత్నించాలన్నారు. ఈ ప్రదర్శ నలో భౌతికశాస్త్రం, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, జీవ శాస్త్రం, అప్లైడ్ మైక్రోబయాలజీ వంటి విభాగాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కన్వీనర్, జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు సైన్స్ డీన్ ప్రొఫెసర్.టి.సుధ మాట్లాడుతూ ఈ ప్రదర్శన రెండు రోజులపాటు ఉంటుందని, వివిధ పాఠశాలలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకోవాలని కోరారు.

పీజీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఎస్వీయూ పరిధిలో గత ఏడాది ఏప్రిల్ లో జరిగిన ఎం ఎస్సి రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయ్యాయని, బి.ఎడ్. మూడో సెమిస్టర్ ఫలితాలు కూడా సంబంధిత వెబిసైట్ ద్వారా విద్యార్థులు పొందవచ్చని డీన్ ఆచార్య సురేంద్ర బాబు తెలిపారు. విడుదలైన ఫలితాల్లో బాటనీ,బయోకెమిస్ట్రీ,జియోలాజీ, హోమ్ సైన్స్, మాథమాటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, జువాలజీ, బయోటెక్నాలజీ, ఆక్వాకల్చర్, వైరాలజీ సబ్జెక్టు కు సంబంధించిన ఫలితాలు విడుదలైనట్లు తెలియజేశారు. వాటితోపాటు బి.ఇడి, మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయని తెలిపారు.

వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

ఎస్ఆర్ పురం మేజర్న్యూస్: ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు ఎంపీటీసీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ చంద్రశేఖర్ ను చిత్తూరు జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తనకి పదవి రావడానికి కృషిచేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కృపా లక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసి, ఇన్చార్జి కృపా లక్ష్మీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని జగనన్నకు బహుమతిగా అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం మండల బిసి సెల్ అధ్యక్షులు బాలాజీ,ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బాల తదితరులు ఆయనకు పూలమాలవేసి , దుశాలవతో ఘనంగా సన్మానించారు.

శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కార్పొరేషన్ సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాళహస్తి మేజర్న్యూస్ : శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కార్పొరేషన్ లో కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి టియు సిసి (ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.వీ నరసింహామూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యు, నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దొడ్ల గౌరీ. హమాలీ నాయకులు మునేయ్య. నంద్యాల గంగాధర్. విజయవాడ మంత్రి నివాసంలొ కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన కేంద్రం విజయవాడ శ్రీకాళహస్తి తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని బ్రాంచులు పూర్తిగా మూత పడిపోతున్న ఈ పరిస్థితులలో కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ ముఠా కార్మికుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని, విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను వెంటనే తెరవాలని కోరారు. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ కి సంబంధించిన అన్ని బ్రాంచీలలో పని విధానాన్ని మెరుగుపరచాలని మంత్రికి టియుసిసి ప్రతినిధి బృందం వివరించడం జరిగింది, వ్యవసాయ శాఖ మంత్రి స్పందిస్తూ ఏపీ సీడ్స్ ని మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది.

తిరుచానూరులో రోడ్డు పనులకు అడ్డంకి .. మహిళల ఆగ్రహం

రేణిగుంట (తిరుచానూరు) మేజర్ న్యూస్: తిరుచానూరు పంచాయతీ పరిధిలో లక్ష్మీనగర్ ప్రధాన రహదారి నిర్మాణ పనులు వివాదానికి దారితీశాయి. గత 30 ఏళ్లుగా వాడుకలో ఉన్న ఈ రహదారిని ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడిన చెరువు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా సిమెంట్ రహదారి (సీసీ రోడ్డు)గా అభివృద్ధి చేయాలని అధికారులు పనులు ప్రారంభించారు.అయితే, పనులు జరుగుతుండగా వెంకటరత్నం అనే వ్యక్తి ఇది తన ఇనాం భూమి అని పేర్కొంటూ పనులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో రహదారి నిర్మాణం తాత్కాలికంగా నిలిచిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఈ దారి ప్రభుత్వ రహదారిగా నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రహదారిని రోజూ వినియోగించే మహిళలు, స్థానికులు పనులు నిలిపివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను డిమాండ్ చేశారు.

కోటలో ఇంటి పన్నులపై సమీక్ష

కోట, మేజర్ న్యూస్ : కోట మండలంలో ఇంటి పన్నులు వసూళ్ళు పనితీరు పై డివిజనల్ అభివృద్ధి అధికారి వాణి కోట గ్రామ పంచాయతీ నందు సమీక్షించారు.కోట మండలం నందు 12 గ్రామ పంచాయతీ లు 100% వసూలు చేశారు అని..కోట గ్రామ పంచాయతీ నందు 34.25 లక్షల కు గాను ఇప్పటికీ 13.5 లక్షలు వసూలు చేశారని.. ఇంకనూ 20.75 లక్షలు వసూలు చెయ్యాలని... వసూళ్ళు లో గ్రామ పంచాయతీ చాలా వెనుకపడినది అనీ.. వసూళ్ళు కు గాను టీమ్ లు ఏర్పాటు చేసుకొని మార్చి మొదటి వారం లోపు 100% వసూలు పూర్తి చెయ్యాలని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు .. ఈ సమీక్షకు ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్, వేణు, అల్లీ బాషా , పంచాయతీ కార్యదర్శి యన్ రాజశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయండి

. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, మేజర్న్యూస్ : నగరంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా పైపులైన్లలో ఎక్కువ భాగం పాడైపోయాయ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. శుక్రవారం ఉదయం అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నూతన యూజిడి అవస్యకతపై మాట్లాడారు. ముప్పయ్ ఏళ్ళ కిందట ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రేనేజి వ్యవస్థ కారణంగా పలు చోట్ల పైపులు పగిలి పోవడంతో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగుతున్నదని ఆయన తెలిపారు. కావున అమృత్ 2.0 పథకం లేదా యూఐడిఎఫ్ కింద తిరుపతిలో నూతన అండర్ గ్రౌండ్ డ్రేనేజి వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. నగర విస్తీర్ణం భారీగా పెరిగినందున నగరంలో 151 కి.మీ కొత్త లైన్లు, 59 కి.మీ రీమోడలింగ్తో కలిపి మొత్తం 210 కి.మీ నెట్వర్క్ ఏర్పాటుకు 248 కోట్లు, 42 వేల ఇళ్లకు కనెక్షన్ల కోసం 36 కోట్లు నిధులు అవసరమని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పందిస్తూ కొత్త యూజిడి నిర్మాణ ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని పాత లైన్ల మార్పుకు దశల వారీగా మార్చిలో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి ..

అంగన్వాడి కార్యకర్తల నిరసన

శాంతిపురం మేజర్న్యూస్ : అంగన్వాడి వర్కర్ల కు ఉద్యోగ భద్రత కల్పించాలని శాంతిపురం మండల అంగన్వాడీ వర్కర్ల యూనియన్ నాయకురాలు యశోద శోభ పేర్కొన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం శాంతిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన శాంతి పురం, రామకుప్పం మండలాల అంగన్వాడీ వర్కర్లు ఆయాలు నిరసన చేశారు. ఈ సందర్భంగా మండల సచివాలయ ఆవరణలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు వాటి నియమాలను రద్దు చేయాలి.అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీలను కార్మికులగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలి.50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్ సరైన సదుపాయాలు మంచి నాణ్యమైన ఆహారం సరైన ప్రీ స్కూల్ విద్యతో సంస్థాగతికరించాలి.ఈసీసీఈ హక్కుల కోసం చట్టం చేయాలి.అంగనవాడీలకు నెలకు 26,000 కనీస వేతనం 10000 పెన్షన్ ఇవ్వాలి.రిటైర్డ్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చట్టం అమలు చేయాలి.ఐసిడిఎస్ ను ఏ రూపం లోనూ ప్రవేటిరించరాదు. ఎఫ్ ఆర్ ఎస్ యొక్క ఈ కేవైసీ పేర్లతో తొలగించరాదు డిజిటలైజేషన్ ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లను వేధించరాదు.అంగన్వాడి వర్కర్లు హెల్పర్లను ఐసిడిఎస్ కు సంబంధంలేని అదనప పనులైన బిఎల్ఓ డ్యూటీలు పెన్షన్ పంపిణీ అప్పగించరాదన్నారు. విత్తన బిల్లు 2025, వికసిత్తు భారతదేశ అధష్టాన బిల్లు 2025 లను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

ఉపాధి పనులు తనిఖీ

చిల్లకూరు, మేజర్న్యూస్ : ఉపాధి హామీ పథకంలో గత ఆర్ధిక సంవత్సరంలో చేసిన పనులను కేంద్ర బృందం పరిశీలించింది. శుక్రవారం మండల పరిధిలోని కలవకొండ, తిక్కవరం, పాలిచర్లవారిపాళెం, కడివేడు, రామారెడ్డిపాళెం గ్రామాల్లో చేసిన పనులను పరిశ్వలించారు. ఇంకుడు గుంటలు, ఫాంపాండ్లు, చెరువు కట్ట పనులు గత సామాజిక తనిఖీల్లో నమోదైన పనులను బృందం తనిఖీ చేసింది. జల సంచయ్-జల బగిరధి పథకంలో బాగంగా కేంద్ర బృందం ప్రతి మండలంలో ఐదు పనులు గుర్తించి తనిఖీ చేస్తున్నట్లు జెఎస్జెబి నోడల్అధికారి సంతోష్కుమార్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలోడ్వామ ఇంజనీర్ గుణ, ఎపిఓ గిరిబాబు, క్షేత్ర సహాయకులు శేషరెడ్డి, పాలిచర్లవారిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

-ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

తిరుపతి సిటీ,మేజర్ న్యూస్: తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయంలో ఈ యేడాది మార్చి 4వ తేదీన ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్పిడిసిఎల్ లో పొరుగుసేవల కింద ఉద్యోగాల కోసం అభ్యర్థులు ప్రజా ప్రతినిధులు,అధికారుల ద్వారా ఒత్తిడి తీసుకు వస్తున్నారని తెలిపారు.ఎపిఎస్పిడిసిఎల్ లో ఉద్యోగ నియామకాలకు అవకాశం లేదని స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ అభ్యర్థులు ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెస్తున్నారని వివరించారు.ఈ నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ నియామకాలకై ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్ డిసి)ను సంప్రదించామని తెలియజేశారు. ప్రైవేటు సంస్థల ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టేందుకు ఎపిఎస్ఎస్ డిసి ముందుకు వచ్చిన నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు మార్చి 4వ తేదీన ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే ఉద్యోగ మేళాకు హాజరై,అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించి, అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 10వ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ/బి.టెక్., పాసైన అభ్యర్థులు ఈ ముఖాముఖికి హాజరై ప్రముఖ ప్రైవేటు కంపెనీలైన డిక్సన్ టెక్నాలజీస్, హీరో మోటా కార్ప్, అమరరాజా గ్రూప్,గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఎనర్జీ హార్వెస్ట్,అపోలో ఫార్మసీ,టివిఎస్ సుందరం ఫాస్ట్నర్స్,ఇండో ఎంఐఎమ్, డైకిన్, జెఎస్ఈబ్ల్యు సిమెంట్స్, రామ్ కో సిమెంట్స్ తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలియజేశారు.ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

గ్రామాల్లో రాత్రి గస్తీ.. ఫ్రెండ్లీ పోలీసింగ్ దిశగా అడుగులు

యర్రావారిపాలెం, మేజర్న్యూస్: శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలలో భద్రతా భావన పెంపొందించేందుకు యర్రావారి పాలెం మండలంలోని యర్రావారిపాలెం గ్రామంలో రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచుతూ, ప్రజలు నిశ్చింతగా జీవించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. రాత్రి సమయంలో గ్రామంలోని ప్రధాన వీధులు, పల్లెలో గస్తీ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి ప్రజలకు వివరించడం జరుగుతున్నదని తెలిపారు. పోలీసులకు భయపడకుండా సమస్యలు, అనుమానాస్పద ఘటనలు వెంటనే తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి, మత్తు పదార్థాల వాడకం ను పూర్తిగా నివారించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మా కుటుంబ గౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదు

– నా కుమార్తె గౌరవం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం
అసత్య వార్తలపై నెలవల సుబ్రహ్మణ్యం కన్నీటి పర్యంతం
–మా కుటుంబంపై అసత్య ప్రచారాల వెనుక వైసీపీ, టీడీపీ నాయకుల హస్తం
– త్వరలోనే నిజాలను నిరూపిస్తాం
–తప్పుడు కథనాలతో వేధిస్తే ఆత్మహత్యే శరణ్యం
–డబ్బు కోసం కాదు, పదవుల కోసం కాదు..
–కేవలం నా బిడ్డ భవిష్యత్తు కోసమే బతుకుతున్నా భావోద్వేగంతో నెలవల సుబ్రహ్మణ్యం.
– ప్రలోభాలకు లొంగవద్దని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మీడియాకు విజ్ఞప్తి

నాయుడుపేట , మేజర్ న్యూస్: రాజకీయ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత కక్షలతో తమ కుటుంబంపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై నియోజకవర్గ అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం తమ కుటుంబం నిరంతరం శ్రమిస్తుంటే, కొందరు పనిగట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలపై మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం నాయుడుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల భావోద్వేగంతో మాట్లాడారు తమ కుటుంబంపై జరుగుతున్న అసత్య ప్రచారాల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆరోపణలు చేశారు. ఈ కుట్రలో ప్రత్యర్థి పార్టీలతో పాటు సొంత పార్టీ నాయకుల పాత్రపై కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తమ కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేలా కొన్ని వార్తా ఛానళ్లు కథనాలు ప్రసారం చేయడంపై ఆవేదన చెందారు.

కుటుంబ కలహాల ప్రచారంపై ఖండన: తమ కుటుంబంలో కలహాలు ఉన్నాయని వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. తన కుమారులు రాజేష్, రంజిత్ తిరుపతిలో ఉంటున్నారని, వారు నియోజకవర్గ రాజకీయాల్లోగానీ, అధికారుల పనితీరులోగానీ ఎక్కడా జోక్యం చేసుకోలేదని వివరించారు.

ఎమ్మెల్యే విజయశ్రీ గెలుపు – చంద్రబాబు నమ్మకం: వయసు రీత్యా రాజకీయాల్లో యువతకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు తన కుమార్తె డాక్టర్ నెలవల విజయశ్రీకి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేసి ఆమెను భారీ మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు.

ఆత్మాభిమానం దెబ్బతీస్తే ఊరుకోం : తప్పుడు ప్రచారాలతో తనను మరియు తన కుటుంబాన్ని కించపరిస్తే భరించలేనని, అవసరమైతే రాజకీయాల నుండి విరమించుకుంటానని లేదా ఆత్మహత్యే శరణ్యమని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. "డబ్బు కోసం గానీ, పదవుల కోసం గానీ నేను ఇక్కడ లేను. కేవలం నా కుమార్తె రాజకీయ ఎదుగుదల, నియోజకవర్గ ప్రజల సేవ కోసమే ఉన్నాను. ప్రలోభాలకు లోంగి తప్పుడు వార్తలు రాసేవారు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి" అని కోరారు.

రాజకీయ విరమణకు సిద్ధం: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం : మేము ఎక్కడైనా ఇసుక దందాలోగానీ, ఇతర అక్రమాల్లోగానీ జోక్యం చేసుకున్నట్లు ఎవరైనా నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాను" అని ఆయన సవాల్ విసిరారు. తమపై వస్తున్న తప్పుడు కథనాల వెనుక వైసీపీ నాయకులు లేదా తెలుగుదేశం పార్టీలోని కొందరు నాయకులు ఉండి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. వీరిద్దరిపై తమకు బలమైన అనుమానాలు ఉన్నాయని, దీనికి సంబంధించిన ఆధారాలను త్వరలోనే సేకరించి నిరూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు కృతజ్ఞతలు : తన కుమార్తెను నియోజకవర్గ ప్రజలు ఆదరించిన తీరు మరువలేమని, కార్యకర్తల రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేమని భావోద్వేగానికి లోనయ్యారు. తన కుమార్తె రాజకీయ ఎదుగుదల కోసమే తాను కష్టపడుతున్నానని పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేసే ప్రచారాలను ఇకనైనా ఆపాలని, లేనిపక్షంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అసత్య వార్తలు ప్రసారం చేసిన ఛానళ్ళపై మరియు వారి వెనుక ఉండి నడిపిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వీరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. నియోజకవర్గంలో తమ కుటుంబానికి ఉన్న మంచి పేరును చెడగొట్టాలని చూసే రాజకీయ శక్తుల నిజస్వరూపాలను అతి త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, సంచి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మురళి కృష్ణ రెడ్డి, పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ నాన్న బాల సుబ్బారావు,రవీంద్రారెడ్డి, ఎస్ జె. రాజేష్, అవధానం సుధీర్, ధనుంజయ్, కాపులురు చక్రపాణి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తేదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

ఈఎస్ఐ ప్రయోజనాలను ఉపయోగించుకోండి

– బీమా వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్. డాక్టర్. పద్మజ

తడ, మేజర్న్యూస్ : ఈఎస్ఐ సంస్థ కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం అందిస్తున్న వైద్యం, ఇతర ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలని బీమా వైద్య శాఖ, కడప (ఈ. ఎస్. ఐ)జాయింట్ డైరెక్టర్. డాక్టర్ పి.పద్మజ పేర్కొన్నారు. ఈ. ఎస్. ఐ.కార్పొరేషన్ ఆవిర్భవించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా జరుపుకొంటున్న పక్షోత్సవాళ్ళో భాగంగా శుక్రవారం స్థానిక తడ సమీపంలని "నిప్పో బ్యాటరీ" కంపెనీలో సూళ్లూరుపేట ఈఎస్ఐ డయాగ్నో స్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈఎస్ఐసి సూచనల మేరకు నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో కంపెనీలో సుమారు 300 మందికి కార్మికులకు ఈఎస్ఐ అందిస్తున్న వైద్య సేవలు, ఇతర ప్రయోజనాలపై జే.డీ.పద్మజ అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో.. స్పెషలిస్ట్ డాక్టర్లు కె. రామ కృష్ణ, జి. ప్రేమ్ చంద్, ఎన్. లీలా కుమారి, ఎస్. కిషోర్, జి. ఉమా మహేశ్వర రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విల్లాల పంచాయతీలో అకమ నిర్మాణాలు తొలగింపు

తిరుపతి రూరల్ మేజర్న్యూస్: తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ పరిధిలోని 491/1,481 సర్వే నెంబర్ లో వర్షపు కాలువ స్థలాన్ని కొంతమంది ఆక్రమంగా నిర్మాణాలు చేపట్టడంతో స్థానికులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన తిరుపతి రూరల్ మండలం రెవెన్యూ సిబ్బంది సమగ్ర విచారణ చేసి ఆక్రమ నిర్మాణాలను కూల్చడం జరిగింది. ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపడితే చట్టరీత్య చర్యలు తీసుకోబడుతుందని రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకు హెచ్చరించారు.

శ్రీకాళహస్తిలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి

శ్రీకాళహస్తి మేజర్న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాళ్లతో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి దేశంలో ఉన్నటువంటి యువత యొక్క గుండెల్లో ధైర్యాన్ని నింపి, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బ్రతకాలి అనే నినాదంతో అందరిని చైతన్య పరిచి మన భారతదేశ స్వాతంత్రం కోసం కేవలం 25 సంవత్సరాలకే ప్రాణదానం చేసి అందరిలోనూ ధైర్యాన్ని నింపిన చంద్రశేఖర్ ఆజాద్ గారిది ఒక గొప్ప చరిత్ర, ప్రతి ఒక్కరు కూడా ఆయనలో ఉన్నటువంటి ధైర్యాన్ని నింపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, గంధం శీను, లక్ష్మణ్, కల్లిపూడి వెంకటేష్, ప్రదీప్ కుమార్, మహేష్, నవీన్, నాదెండ్ల రాజేష్, భాను, రాజా తదితరులు పాల్గొన్నారు.

గద్దలమిట్ట లో సివిల్ రైట్స్ డే

వాకాడు, మేజర్న్యూస్ : వాకాడు మండలం యారగాట్టి పల్లి పంచాయతీ పరిధిలోని గద్దలమిట్ట గ్రామంలోని గిరిజన కాలనీ లో శుక్రవారం మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో సివిల్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి గిరిజనులకు వివరించారు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, ఎలాంటి సమస్యలు వచ్చిన ఆ సంబంధించిన అధికారులు దృష్టికి వెళ్లి సమస్యను పరిశీలించుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి నరేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో అరుణ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో పనబాక లక్ష్మి

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శనివారం టీటీడీ బోర్డు మెంబర్, మాజీ కేంద్ర మంత్రి, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొనబాక లక్ష్మి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు దర్శనంనకు విచ్చేశారు. వారికి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి. ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గుర్రప్ప శెట్టి, ప్రోటోకాల్ ఏపీఆర్ఓ శ్రీనివాసులు, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు ఇంటి పట్టా పంపిణీ

చిల్లకూరు, మేజర్న్యూస్: మండల పరిధిలోని తొణుకుమాల గ్రామ పంచాయతీలో స్థలంలేని నిరుపేద చిట్టేటి ముత్యాలయ్యకు తహసిల్దార్ జ్యోతి ఇంటి పట్టా పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం ముత్యాలయ్య కుటుంబానికి 3 సెంట్లు నివాసయోగ్యమైన ఇంటి స్థలమును లబ్దిదారుడికి అందచేవారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ శ్రీనివాసులు, చిల్లకూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, యూనిట్ ఇంచార్జి అరిపినేటి విజయభాస్కర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాగి చంద్రయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యేచే పెన్షన్ల పంపిణీ

వెదురుకుప్పం, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చే శనివారం ఉదయం మండలంలోని టీకేం పురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసినట్లు వెదురుకుప్పం టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన మురళి చెప్పారు. కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

నేడు కౌన్సిల్ సమావేశం

పుంగనూరు, మేజర్: పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం నందు ఈనెల 28వ తేదీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ అలీ భాష ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ అధికారులు హాజరు వారి కోరారు.

అప్పుల బాధతో యువకుడు బలవన్మరణం

పెనుమూరు మేజర్ న్యూస్: అప్పుల బాధతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెనుమూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు విరాళాలు ఉన్నాయి పెనుమూరు పెనుమూరు గ్రామపంచాయతీ పంచాయతీ పరిధిలోని గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన రవి కుమారుడు కే దిలీప్(26) అట్లవారి పల్లె హరిజనవాడ గ్రామంలోని వాళ్ల తాతయ్య ఇంట్లో ఉంటూ గురువారం మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయమై పోలీసులు విచారణలో దిలీప్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాడని, దీనికి తోడు స్నేహితులు, బంధు వర్గం వద్ద అప్పులు పాలు కావడంతో తీసుకునా అప్పు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురై బలవన్మరణం పాల్పడ్డాడని కుటుంబీకులు చెబుతున్నారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దిలీప్ మృతి దేహాన్ని చిత్తూరు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు పోలీసులు తెలిపారు.

వైకాపా నేతకు మాజీ డిప్యూటీ సీఎం ఘన నివాళి

ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్: మండలంలోని క్షీరసముద్రం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురై మరణించడం జరిగింది. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నేతను కోల్పోవడం బాధగా ఉందని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి విచారం వ్యక్తం చేశారు. బాధితు కుటుంబానికి అన్ని విధాలుగా వైఎస్ఆర్సిపి పార్టీ తాను అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, రాష్ట్ర మేధావులు విభాగం కార్యదర్శి రజిని, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్దన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్ నాయకులు రవి, రఘు, బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై స్వామివారు ఆశీనులై పుష్కరిణిలో మూడుసార్లు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. కాగా, మూడవరోజు శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు తిరుచ్చిపై సర్వాలంకార భూషితుడై పురవీధుల్లో ఊరేగిన అనంతరం కోనేటిలోని తెప్పపై ఆశీనుడై మూడుసార్లు విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో (విద్యాఉరోగ్యం) డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సైనిక్ ఫలితాలలో విశ్వం విజయభేరి

ఏపీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: 2026 జనవరి 18 తేదీ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో తిరుపతికి చెందిన విశ్వం విద్యాసంస్థల విద్యార్థులు విజయబేరి మోగించి ఘన విజయం సాధించారు. ఇందులో విశ్వం విద్యార్థిని కేక్ గీతిక 300 మార్కులు గాను 285 మార్కులుతో ఏపీ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించి సంచలం ఫలితాన్ని నమోదు చేశారు. విశ్వం విద్యాసంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎన్.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో పాటు అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు అత్యుతమ్మ మార్కులు సాధించడం విశ్వం విద్యాసంస్థల విద్యా ప్రమాణాలకు నిదర్శనమన్నారు. గత 36 సంవత్సరాలుగా పోటీ పరీక్షలలో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించడం విశ్వం విద్యార్థులకు ఆనవాయితీగా మారిందని, రికార్డు స్థాయి ఫలితాలు తమ సంస్థ ప్రతిష్టను మరింత పెంచాయని తెలిపారు. విద్యార్థుల విజయంలో కృషి చేసిన అధ్యాపక బృందానికి మరియు విశ్వాసంతో సహకరించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థిని తల్లిదండ్రులు శివప్రియ, సురేష్ రెడ్డి, పాల్గొని విద్యార్థులను అభినందించారు. మరిన్ని వివరాలకు 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

రెవెన్యూశాఖ వేధింపులు.. పురుగుల మందు తాగి రైతు ఆత్మ హత్యాయత్నం...?

ఈ ఘటనలో రెవెన్యూ శాఖ, టిడిపి నాయకుల ప్రమేయం ఏ మాత్రం లేదు.. ఎస్పై తేజస్విని

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: 40 సంవత్సరాల అనుభవ గల భూమి పై టిడిపి నాయకుల ఒత్తిడితో రెవెన్యూశాఖ సిబ్బంది మా భూములపై ఏమాత్రం హెచ్చరికలు లేకుండా, భూమికి అమర్చిన కంచెను తీసి వేయాలని దౌర్జన్యానికి దిగడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన చిత్తూరుజిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండలం, ఎర్రమరాజుపల్లి రెవిన్యూ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఘటనపై సమాచారం మేరకు ఎస్ఐ తేజస్విని పరిస్థితిని గమనించి ఘటన ప్రదేశానికి చేరుకున్నారు. పురుగుల మందు సేవించిన రైతు వెంకట్రామిరెడ్డిని హుటాహుటిన పచ్చికాపల్లం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స కోసం తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రుయా హాస్పిటల్‌కి 108 ద్వారా తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

వెంకటరామిరెడ్డి ఘటనలో.. రెవెన్యూ, టీడీపీ నాయకులు పాత్ర ఏం మాత్రం లేదు.. ఎస్పై.... స్థానిక ఎస్పై వివరాల మేరకు రైతు వెంకట రామిరెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటనలో రెవెన్యూ శాఖ, స్థానిక టిడిపి నాయకుల ప్రమేయం ఏమాత్రం లేదన్నారు. వెంకట్రా

మిరెడ్డి సాగు బడిలో ఉన్న భూమి ప్రభుత్వం భూమిగా రెవెన్యూ శాఖ గుర్తించారు. రైతు వెంకటరామిరెడ్డితో సమస్యపై చర్చించే క్రమంలో రైతు వెంకట్రామిరెడ్డి ఆవేశపడి పురుగులమందు సేవించడం జరిగిందన్నారు. ఇందులో రెవెన్యూశాఖ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులకు ప్రమేయం ఏమాత్రం లేదని ఎస్ఐ వివరణ ఇచ్చారు.

ఆత్మహత్యాయత్నం ఘటన.. ఓ నటన.. టిడిపి నాయకుల వివరణ

గ్రామానికి స్మశానం కావాలని తాసిల్దార్ దృష్టికి అర్జీ రూపంలో ఒక ప్రతిని సమర్పించడం జరిగిందని నాదముని రెడ్డి మాజీ సర్పంచ్, చంగల్‌రాయులు, బాలసుబ్రమణ్యం రెడ్డి, మనీ, వెంకటేశులు, ఆనందమ్మ, వరదారెడ్డి, ప్రతాప్,హేమాద్రిరెడ్డి, జంగారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జయ లక్ష్మమ్మలు వివరణ ఇచ్చారు. వారు మాట్లాడుతూ మా గ్రామానికి స్మశానం కావాలంటూ ఇదివరకే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వీరన్నారు. అనంతరం అర్జీరూపంలో తాసిల్దార్ కార్యాలయంలో మా గ్రామానికి స్మశానం కల్పించాలని కోరామన్నారు. మా గ్రామసమీపాన ఉన్న పొలంలో స్మశానానికి అనువుగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించారన్నారు. ఈ క్రమంలో స్థానిక రైతు వెంకట్రామిరెడ్డి బంగారమ్మ దంపతులు రాజీ పడలేదన్నారు. ఈ ఆత్మహత్య ఘటన ఓ నటనని టిడిపి నేతలు వివరణ ఇచ్చారు.

ఎస్వీయూలో ఘనంగా సైన్స్ డే ఫెస్టివల్

విద్యతో పాటు కళలపై ఆసక్తి చూపాలి

రిజిస్ట్రార్ భూపతి నాయుడు పిలుపు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎస్వీయూ డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ డ్రామా ఫెస్టివల్ నిర్వహించారు. అన్నమయ్య పవన్ వేదికగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్ చంద్రయుడు హాజరై ఎస్వీయూ కల్చరల్ విభాగం డైరెక్టర్ ఆచార్య మురళీధర్, సమన్వయకర్త డా.పత్తిపాటి వివేక్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. చంద్రయుడు మాట్లాడుతూ సైన్స్ ప్రతి ఒక్కరు జీవితంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, రాబోయే రోజుల్లో ఏఐ తోనే జీవనం కొనసాగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 15 కళాశాలల 150 మంది విద్యార్థులు పాల్గొని సైన్సు

డ్రామా పై నాటికలు ప్రదర్శించారు. అలాగే ఉమెన్ ఇన్సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, వరద బెనిఫిట్స్ ఆఫ్ మ్యాన్ కైండ్, గ్రీన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లైమేట్ చేంజ్, స్మార్ట్ అగ్రికల్చర్, అంశాలపై పోటీలు నిర్వహించారు. ముగింపు సమావేశానికి రిజిస్ట్రార్ హాజరై సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు రాణించాలని పిలుపునిచ్చారు.

విజేతలకు బహుమతులు ప్రధానం... సైన్స్ డే ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు రిజిస్ట్రార్ భూపతి నాయుడు బహుమతులను ప్రధానం చేశారు. జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల మొదటి బహుమతి, బిటి డిగ్రీ కళాశాలకు రెండవ, విజయం డిగ్రీ కళాశాల రెండో బహుమతి సాధించారు. అలాగే మదనపల్లి గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల, పీలేరు సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల, మదనపల్లి శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులు బహుమతులను సాధించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఆకుల మల్లేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ డాక్టర్ వనిత శరత్ బాబు, హరీష్, చరణ్ చోప్రా విద్యార్థులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

విద్యార్థుల భవిష్యత్‌కు ప్రాధాన్యతనిచ్చే పథకాలు గ్రామీణ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయి

– ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం

కుప్పం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల భవిష్యత్‌కు ప్రాధాన్యతనిచ్చే పథకాలు గ్రామీణ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం మండలం పరిధిలోని చందం గ్రామం జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో మునిరత్నం పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు మరియు నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించాను. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు మరియు విద్యార్థుల భవిష్యత్‌కు ప్రాధాన్యతనిచ్చే పథకాలు గ్రామీణ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నాను. అలాగే విద్యా రంగంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆధునిక విద్యా సంస్కరణలు పాఠశాలల పురోగతికి దోహదపడుతున్నాయని వివరించాను. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని సూచించారు.

మినీ గురుకులంలో పుట్టిన రోజు వేడుకలు

గూడూరు, మేజర్‌న్యూస్: మినీ గురుకులం పాఠశాల చిన్నారులకు శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రపంచ యన్‌జిఓ దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో నిర్వహించారు. ప్రతి నెల గురకులంలో ఒకరోజు చిన్నారుల పుట్టిన రోజు వేడుకలు మయూరి శ్యామ్ నిర్వహిస్తారు. మినీ గురుకులంలో పిల్లలకు జన్మదిన వేడుకలు నిర్వహించటం చాలా సంతోషాన్నిస్తుందని శ్రీ కృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సభ్యులు వెంకటేశ్వరరావు, నాగేంద్ర, విజయ్, మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ వేధింపులతో... పురుగుల మందు తాగి రైతు ఆత్మ హత్యాయత్నం

– ఈ ఘటనలో రెవెన్యూ శాఖ, టిడిపి నాయకుల ప్రమేయం ఏ మాత్రం లేదు.. ఎస్సై చిట్టెమ్మ

కార్వేటినగరం మేజర్ న్యూస్ : 40 సంవత్సరాల అనుభవ గల భూమిపై టిడిపి నాయకుల ఒత్తిడితో రెవిన్యూ శాఖ సిబ్బంది మా భూములపై ఏమాత్రం హెచ్చరికలు లేకుండా,భూమికి అమర్చిన కంచెను తీసివేయాలని దౌర్జన్యానికి దిగడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నా నికి పాల్పడిన ఘటన చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం,కార్వేటినగరం మండలం, ఎర్రమరాజు పల్లి రెవిన్యూ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకు చోటు చేసుకుంది. స్థానిక ఘటనపై సమాచారం మేరకు ఎస్ఐ చిట్టెమ్మ పరిస్థితిని గమనించి ఘటన ప్రదేశానికి చేరుకున్నారు. పురుగుల మందు సేవించిన రైతు వెంకట్రామిరెడ్డిని హుటాహుటిన పచ్చికాపల్లం ప్రభుత్వ ఆసుపత్రి కి ప్రథమ చికిత్స కోసం తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రుయా హాస్పిటల్ కి 108 ద్వారా తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

వెంకటరామిరెడ్డి ఘటనలో.. రెవిన్యూ,టిడిపి నాయకులు పాత్ర ఏం మాత్రం లేదు.. ఎస్సై

స్థానిక ఎస్సై వివరాల మేరకు రైతు వెంకటరామిరెడ్డి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటనలో రెవెన్యూ శాఖ, స్థానిక టిడిపి నాయకుల ప్రమేయం ఏమాత్రం లేదన్నారు. వెంకట్రామిరెడ్డి సాగు బడిలో ఉన్న భూమి ప్రభుత్వం భూమిగా రెవెన్యూ శాఖ గుర్తించారు. రైతు వెంకటరామిరెడ్డి తో సమస్యపై చర్చించే క్రమంలో రైతు వెంకట్రామిరెడ్డి ఆవేశపడి పురుగుల మందు సేవించడం జరిగిందన్నారు. ఇందులో రెవెన్యూ శాఖ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులకు ప్రమేయం ఏమాత్రం లేదని ఎస్ఐ వివరణ ఇచ్చారు.

– ఆత్మహత్యాయత్నం ఘటన.. ఓ నటన.. టిడిపి నాయకుల వివరణ

గ్రామానికి స్మశానం కావాలని తాసిల్దార్ దృష్టికి అర్జీ రూపంలో ఒక ప్రతిని సమర్పించడం జరిగిందని నాదముని రెడ్డి మాజీ సర్పంచ్, చంగల్ రాయులు, బాలసుబ్రమణ్యం రెడ్డి, మనీ, వెంకటేశులు, ఆనందమ్మ, వరదారెడ్డి, ప్రతాప్,హేమాద్రి రెడ్డి, జంగారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జయ లక్ష్మమ్మ తదితరులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి స్మశానం కావాలంటూ ఇదివరకే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వీరన్నారు. అనంతరం అర్జీ రూపంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో మా గ్రామానికి స్మశానసతి కల్పించాలని కోరామన్నారు. తదనంతరం మా గ్రామ సమీపాన ఉన్న పొలంలో స్మశానానికి అనువుగా ఉన్న ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో స్థానిక రైతు వెంకట్రామిరెడ్డి బంగారమ్మ దంపతులు రాజీ పడలేదన్నారు. ఈ ఆత్మ హత్య ఘటన ఓ నటనని.. స్థానిక టిడిపి నేతలు వివరణ ఇచ్చారు.

నెలవల కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారు

– ఎవరి స్వలాభం కోసం చేస్తున్నారు. కావాలనే

– దళిత ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్నారు. పుట్టు...

సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే నెలవల కుటుంబాన్ని కావాలనే అప్రతిష్టపాలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాని పుట్టు రమణమూర్తి పేర్కొన్నారు. సూళ్లూరుపేట నియోజక వర్గానికి నెలవల కుటుంబ నుంచి వచ్చిన మహిళా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ వరస కథనాలతో ఆ కుటుంబానికి ఎదో రకంగా డ్యామేజ్ చేసి ఎదో రకంగా లబ్ది పొందాలని చూస్తున్నారని వీటి వెనక ఎవరి హస్తం ఉంది . ఇదంతా ఎవరి స్వలాభం కోసం చేస్తున్నారు. దీని వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తుంది. ఈ లాంటి విషయాలను పార్టీ పెద్దలు చొరవ తీసుకుని ఈ కుట్ర వెనక ఉన్నది ఎవరు అన్నా విషయాన్ని తెలుసుకొని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక మహిళా ఎమ్మెల్యే గా నియోజక వర్గం అభివృద్ధి కోసం అటు అసెంబ్లీ సాక్షిగా నిధులు కోసం కృషి చేస్తుంటే ఇక్కడ ఉన్న కొంతమంది నెలవల కుటుంబం పై ఉన్న ద్వేషంతో ఈ లాంటి నీచమైన రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పక్షంలోనే ప్రతి పక్షం పాత్ర పోషిస్తూ నెలవల కుటుంబం పై నిందలు వేస్తూ పబ్బం గడుపు కోవడం సిగ్గుచేటుగా ఉందని. ఎన్నికల సమయంలో నెలవల ఓటమి కోసం పని చేసిన వారు కూడ ప్రస్తుతం ఎమ్మెల్యే పేరు చెప్పుకుని రాజ కీయం చేస్తున్న వారిపై కూడ దృష్టి సారించాలి ని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది ఎమ్మెల్యేలు ఉండగా ఒక యస్సి నియోజిక వర్గానికి చెందిన దళిత ఎమ్మెల్యేను ఈ విధంగా అవమాన పరచటం భాదకరంగా ఉందని అన్నారు. ఆమె నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ' నియోజక వర్గం అభివృద్ధి కోసం, అంతే కాకుండా ఎన్నడూ లేనివిధంగా సియం రిలీఫ్ పండు ను ఇప్పటికే సుమారు 4 కోట్లు కు రూ: పైగా లబ్దిదారులకు అందించిన ఘనత ఆమె కే దక్కిందని అన్నారు. మాజీ పార్ల మెంట్ సభ్యులు తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జీ నెల వల సుబ్రమణ్యం , కుటుంబం మీద ఎదో రకంగా ఆమెకు దూరం చేసి ఆమె ద్వారా లబ్ది పొందాలన్న ఒక ఉద్యేశ్యంతో నే ఈ లాంటి వాటికి సపోర్టు చేస్తున్నట్లుగా ఉందని ఈలాంటి వాటికి ఆయన భయపడే వ్యక్తి కాదని ఆయన స్పష్టం చేశారు.

ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ - సేవలపై పరిశీలన

గుడిపాల, మేజర్ న్యూస్: గుడిపాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై విస్తృతంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగిని ప్రత్యక్షంగా పలకరించి, చికిత్స విధానం, సిబ్బంది స్పందన, మందుల లభ్యత వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సందర్భంగా మందుల నిల్వ గదిని సందర్శించిన ఎంపీపీ, అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని వైద్యాధికారికి సూచించారు. మందుల కొరత వల్ల ఏ ఒక్క రోగికీ ఇబ్బంది కలగకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన ఔషధాలు నిరంతరం సరఫరా అయ్యేలా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. ఇటీవల ప్రారంభమైన సంజీవిని, సేవల అమలుపై సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రతి రోగికి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసి వారి ఆరోగ్య కార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, తద్వారా అపాయింట్‌మెంట్ సౌకర్యం ద్వారా వేగంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రజలకు అన్ని ఆరోగ్య పథకాలు, సేవలపై అవగాహన కల్పిస్తూ 155337 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగించేలా సూచనలు ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ మాట్లాడుతూ, "ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలి. ప్రజలకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం జరగకూడదు. తక్షణ పరిష్కారం కోసం మన శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరింపజేస్తాను" అని హామీ ఇచ్చారు. గుడిపాల మండలంలోని ప్రజలకు నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పని చేయాలని ఎంపీపీ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందే సేవలే గ్రామీణ ప్రజలకు ప్రాణాధారం అని పేర్కొంటూ, సేవల ప్రమాణాలు మెరుగుపడాలంటే సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ తనిఖీలో సింగిల్ విండో చైర్మన్ పి. ప్రతాప్ నాయుడు, బీజేపీ నాయకులు దనంజయనాయుడు, గుడిపాల వైద్యాధికారి డాక్టర్ సంధ్య, సూర్యనారాయణ, చంద్రమ్మ, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మిట్టపల్లిలో కెఎస్ ఎస్ సమావేశం

– ప్రభుత్వ పథకాల ప్రచారానికి డోర్ టు డోర్ వెళ్ళాలి

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో కెఎస్ ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎపీఎస్ ఆర్ టి సి ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం పాల్గొన్నారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై గ్రామస్థులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చేరవేయాలని నిర్ణయించబడింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించాలని కెఎస్సెస్ సభ్యులకు సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా కెఎస్సెస్ సభ్యులు బాధ్యతగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సాధికారత, గ్రామాభివృద్ధి మరియు సామాజిక ఐక్యత కోసం కెఎస్సెస్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్,జిల్లా అధికార ప్రతినిధి సాంబశివమ్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కడ మెంబర్ రామచంద్రన్, లీలా వెంకటేష్, చలపతి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, గ్రామ పెద్దలు, మహిళా సభ్యులు, యువత, కెఎస్ ఎస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిసిఆర్ హెచ్‌తో మహిళా వర్సిటీ ఒప్పందం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, పద్మావతి మహిళా వర్సిటీ మధ్య శుక్రవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇంటిగ్రేటివ్ నెట్‌వర్క్ ఫార్మకాలజీ ఆఫ్ హోమియోపతి మెడిసిన్స్ ఫర్ ది ట్రీట్‌మెంట్ ఆఫ్ క్రానిక్ డిసీజెస్ అనే సహకార పరిశోధన ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి రెండు సంస్థలు అంగీకరించాయి. ఈ మేరకు శుక్రవారం కౌన్సిల్ తరపున క్లినికల్ రీసెర్చ్ యూనిట్ (హోమియోపతి) ఆఫీసర్ ఇన్-ఛార్జ్ డాక్టర్ జి.ఆర్.రెడ్డి, డాక్టర్ జి. వి. నరసింహ కుమార్, డాక్టర్ దిగ్విజయ్ వర్మ, హాజరయ్యా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ రిజిస్ట్రార్ ఆర్.ఉష హాజరై సంతకాలు చేశారు. ఈ సహకారం పరిశోధన సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని, ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ఆవిష్కరణను ప్రోత్సహిస్తుందని, దీర్ఘకాలిక వ్యాధి చికిత్సా విధానాలలో ఆధారాల ఆధారిత విధానాలకు దోహదపడుతుందని భావిస్తున్నారు. రెండు సంస్థల మధ్య శాస్త్రీయ ధ్రువీకరణ, అనువాద పరిశోధన, విద్యా మార్పిడిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

పిల్లల పట్లతల్లిదండ్రుల సంరక్షణ ఉండాలి

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: పిల్లల పట్ల తల్లిదండ్రుల సంరక్షణ అధికంగా ఉండాలని ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. రాష్ట్ర ప్రజారోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. సమావేశంలో చిత్తూరు డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి క్లినికల్ సైకాలజిస్ట్ తాన్యాదేవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల గురించి, వారికి అసభ్య వీడియోలు చూపించడం గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి, పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను నివారించడం గురించి వివరించారు. వెదురుకుప్పం సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ బాబు ఫోక్సో చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో పచ్చికాపలం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య, ఎంఈఓ లు మహేశ్వరరావు, దామోదరం,ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, సైకియాట్రిక్ సామాజిక కార్యకర్త శిల్ప, ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో వైభవంగా ఎస్ ఎల్ సి కార్యక్రమం

కుప్పం, మేజర్‌న్యూస్: పట్టణంలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం ఎస్ఎల్‌సి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము చేసినటువంటి మోడల్స్ ను, పాఠ్యాంశ విషయాలను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో మానసిక వికాసం కలిగి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, ఏజీఎం రవీంద్ర పని కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అంజలి, కళాశాల ఏజీఎం బాలకృష్ణ, విద్యార్థుల తల్లితండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఔషధ రంగంలో ఏఐ టెక్నాలజీ ఉపయోగకరం

రామచంద్రపురం, మేజర్ న్యూస్: సెవెన్ హిల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మశీ రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని ఫార్మా జెస్ట్-2.ఖ26 వార్షిక ఉత్సవాలు గురు, శుక్ర వారాల్లో టెక్నో, కల్చరత స్టోక్స్ విభాగాలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదునాటన ూ× టెక్నాలజీని ఔషద రంగంలో విజయవంతంగా ఎలా ఉపయోగించాలి వివిధ ఫార్మశీ కాలేజీ కు చెందిన నిపుణులు సంభాషించారు.బాడ్మింటన్, వాలీవాల్, కబడ్డీ, చెస్స్ మరియు కారమ్స్ మొదలగు క్రీడలలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున వివిధ నాటకాలు, సంగీతాలు నృత్య కార్యాక్రమాలలో పోటీలు పడ్డారు. విజేతలందరు కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన బాబు అభినందనలు తెలియజేశారు.

పదవీ విరమణ పొందిన డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీదేవి

పెనుమూరు, మేజర్ న్యూస్: మండల డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి శుక్రవారం పదవి విరమణ చేపట్టారు. సందర్భంగా పెనుమూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ నందు డిప్యూటీ ఎంపీడీవో (ఎస్ జి ఎస్ డబ్ల్యు) కె. లక్ష్మీదేవి పదవి విరమణ చెందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సేవలను గుర్తించి మండల శాఖ అధికారులు ఆమెకు ఘనంగా దుస్సాల వాళ్ళతో సన్మానించి సత్కరించారు ఈ సమావేశం నందు (ఎస్ జి ఎస్ డబ్ల్యు) జిల్లా ఇన్చార్జి అధికారి రవికుమార్ , ఉపాధి హామీ ఏపీ ఓ గుణశేఖర్, పెనుమూరు మండల ప్రజా పరిషత్ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు, అలాగే వెదురు కుప్పం మండల ఎంపీడీవో పురుషోత్తం వారి సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయండి

- జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:
నేటి వరకు జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందుజిల్లాలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయుచున్నామని అందుకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను సలహాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బి ఎల్ ఓ లకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించుకోవచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సంబంధిత బిఎల్వోలు 85 శాతం మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా బి ఎల్ ఏ ను వెంటనే నియమించడానికి కసరత్తు చేయాలని సూచించారు. ప్రస్తుతం మన జిల్లా 2002-2025 ఎన్నికల జాబితాతో ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్‌లో 74.45 శాతం పురోగతిని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ తేదీ నాటికి జిల్లాలో 7 నియోజకవర్గంలో కలిపి పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు సంబంధించి 15,77,743మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పోలింగ్ స్టేషన్లో 1776 ఉన్నాయని తెలిపారు.18 సం. ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ సీఐ వెబ్‌సైట్‌లో రోజు వారీ పురోగతిని ప్రకటించి చున్నామని తెలిపారు. మొత్తం క్లెయిములు 6,571 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు, ఫారం 6 -1071,ఫారం 7-798,ఫారం 8-4702 పెండింగ్లో ఉన్నాయని పొలిటికల్ పార్టీ వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్ పార్టీ ప్రతినిధి ఎన్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ కల్లూరి బాల సుబ్రమణ్యం, ఏవో వాసుదేవన్, ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో పన్నీర్ సెల్వం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం సమాజ మార్పుకు దారితీసే శక్తివంతమైన సాధనం

-రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కిరణ్ కుమార్

కుప్పం, మేజర్‌న్యూస్: సాహిత్యం సమాజ మార్పుకు దారితీసే శక్తివంతమైన సాధనమని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కిరణ్ కుమార్ పేర్కొన్నారు.ద్రావిడ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఎస్ ఎం టి మాలతి చందూర్ ఎండోమెంట్ లెక్చర్ సీరియస్ ఫర్ వర్క్ షాప్ వాలిడిక్టరీ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ద్రావిడ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన "దక్షిణ భారత కథా, నవలా సాహిత్యాల్లో స్త్రీల సమస్యలు: స్పందనలు మరియు పరిష్కారాలు" అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం సమాపన ఉత్సవానికి గౌరవ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో 20వ శతాబ్దపు నవలల్లో మహిళల జీవన అనుభవాలు, సామాజిక అసమానతలు, కుటుంబ వ్యవస్థలో ఎదురైన కష్టాలు మరియు సాహిత్యం ద్వారా వచ్చిన చైతన్యాన్ని గుర్తించి తెలుగు శాఖ ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సాహిత్యం సమాజ మార్పుకు దారితీసే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.సదస్సు కన్వీనర్ మరియు తెలుగు శాఖాధిపతి డాక్టర్ పళని తన మాట్లాడుతూ ఈ రెండు రోజుల్లో పదిమంది వక్తలు చేసిన ప్రసంగాలను సమగ్రంగా విశ్లేషించారు. విలువ లేని గృహ శ్రమ, లైంగికమైన అణచివేత, మత ఆధారంగా ఏర్పడిన పితృ స్వామిక భావజాలాన్ని ఎదిరిస్తూ మహిళా విముక్తికి చైతన్యమే సరైన పరిష్కారమని, అటువంటి చైతన్యాన్ని అందించే సాహిత్యాన్ని రచయితలు అందించాలని మేధావులు ప్రజల్లో విశేషంగా ప్రచారం చేయాలని కోరారు. స్త్రీలకు స్వీయ గౌరవం, విద్యా ప్రాధాన్యం వంటి అంశాలు సాహిత్యంలో ప్రధానంగా ప్రతిఫలించాయని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సులో తెలుగు, తమిళ, కన్నడ మరియు మలయాళ భాషల నుండి పరిశోధకులు, పలువురు సాహిత్య అభిమానులు, రచయితలు ప్రత్యేకంగా వచ్చి పాల్గొన్నారు. పండితుల ఉపన్యాసాలు, పత్రాల ప్రదర్శనలు మరియు చర్చలు సదస్సును విజయవంతం చేశాయని పేర్కొన్నారు. సమాపన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భాషా విభాగాల పీఠాధ్యక్షులు ప్రొఫెసర్ కె. శ్రీదేవి మాట్లాడుతూ ద్రావిడ విశ్వవిద్యాలయ స్థాపనకు అనుగుణంగా జరిగిన ఈ కార్యక్రమం బలవంతమైందని రెండు రోజులు చాలా అర్థవంతమైన చర్చ జరిగిందని వివరించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం,పిఆర్ఓ పిఎస్ గణేష్ మూర్తి పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ఏర్పేడు, మేజర్ న్యూస్: ఏర్పేడు మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వివిధ గ్రామాలలో పంపిణీ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి. ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలో క్రింద గ్రామాలలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులు ఇంటి వద్దనే ఇవ్వడం జరిగింది. గోవిందవరం పి లత 60,795. మునగలపాలెం క్రిష్ణమ్మ 2,60,087. సదాశివపురం వి రాజేంద్ర 79,365. సరస్వతికండ్రిగ కొండప్పగారి విశాఖ 79,340. శీనయ్య - 30,786. ముసలిపేడు చరణ్ కుమార్- 33,734. ధనలక్ష్మి - 20,460. సీతారాంపేట వెంకటాపురం ఎం మోనిషా 1,69,470. పల్లం రమణయ్య 2,50,28 తనూజ -75,300. పంగూరు గిరి- 1,12,254. కాట్రాకాయలగుంట గురునిత్విక్ 40,600. చిరంజీవి 40,350. పాగాలి ఎం బాలకృష్ణ రెడ్డి 3,22,568 మొత్తం 15,75,390 పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, సూరినాయుడు, చంద్రశేఖర్ నాయుడు, రాఘవేంద్ర, కేశినేని సుబ్రహ్మణ్యం, గాలి క్రిష్ణవేణి, రాచటి సుబ్రహ్మణ్యం, గుణాయాదవ్, రమణ ,నారాయణ కూటమి నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం

పలమనేరు, మేజర్ న్యూస్: పలమనేరు నియోజకవర్గానికి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదుల అభివృద్ధి సంస్థ చైర్మన్,చిత్తూరు పార్లమెంట్ ఉద్యమి సభ్యత కార్యక్రమాల సమన్వయకర్త శ్రీ వేగుళ్ల లీలా కృష్ణ విచ్చేశారు. స్థానిక జనసేన నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పలమనేరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ ఇంచార్జ్, ఏఎంసి వైస్ చైర్మన్ పసుపులేటి దిలీప్ తోపాటు ఆరు మండలాలు ఇన్చార్జి మోత్కూరు నాగరాజు, రంపాల శివ,ఏబీఎన్ బాబు,చందు కుమార్, దొంతల హరీష్,నాని,జిల్లా కార్యదర్శి పూల చైతు, సీనియర్ నాయకులు జిల్లేడు అరుణ్ కుమార్, వీర మహిళ మురాదు, పసుపులేటి రాజేష్, జనార్ధన్, వినోద్, మాధవ్ జగదీష్,మూర్తి, రమేష్,రాజు, అనిల్, లవ కుమార్, సోమశేఖర్, ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు.

సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

పలమనేరు, మేజర్‌న్యూస్: పలమనేరు పట్టణంలోని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్, గుండె,షుగర్ వ్యాధులపై ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమాన్ని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఏ ఎం) పలమనేరు నియోజకవర్గం అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధునిక జీవనశైలిలో వేగవంతమైన మార్పులు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వ్యాయామం లోపం వంటి కారణాల వల్ల గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్, బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ యుగంధర్ తెలిపారు. ఈ శిబిరానికి ప్రత్యేకంగా బెంగళూరు నగరం నుండి క్యాన్సర్, కార్డియాలజీ (గుండె సంబంధిత), డయాబెటాలజీ (షుగర్) రంగాల్లో నిష్ణాతులైన వైద్య నిపుణులను వచ్చారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికి బీపీ, రక్తంలో షుగర్ స్థాయి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన రోగులకు ఉచితంగా ఈసీజీ (ఈసీజీ) ఎకో (ఈ సి హెచ్ ఓ)పరీక్షలను కూడా నిర్వహించారు. కొంతమందికి ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించి తగిన సలహాలు, సూచనలు చికిత్స అందించారు. అనంతరం డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి తన జీవనశైలిని మార్చుకుంటున్నాడు. యాంత్రిక జీవన విధానానికి అలవాటు పడుతూ ఆరోగ్యంపై దృష్టి తగ్గిపోతోంది. రోజువారీ పనుల్లో నిమగ్నమై సంపాదనపై మాత్రమే శ్రద్ధ పెట్టడం వల్ల శరీర ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. దానివల్ల గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్, బీపీ, షుగర్ వంటి వ్యాధులు యువతలో కూడా పెరుగుతున్నాయి. ఎప్పుడూ సంపాదనే కాకుండా ఆరోగ్యంపైన కూడా సమానంగా శ్రద్ధ పెట్టాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని గుర్తుంచుకోవాలి" అని పేర్కొన్నారు.ఈ శిబిరం ద్వారా సుమారు 220 మంది ప్రజలు లాభపడ్డారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కొంతమంది రోగులకు ఉన్న సమస్యలు గుర్తించి తక్షణమే తగిన చికిత్స అవసరమని సూచించగా మరికొందరికి జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని వైద్యులు సూచించారు.క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయగలమని నిపుణులు తెలిపారు. ధూమపానం, మద్యం సేవనం, కలుషిత ఆహారం, వ్యాయామం లోపం, జన్యుపరమైన కారణాలు వంటి అంశాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని తెలిపారు. అలాగే గుండె సంబంధిత వ్యాధులు అధిక కొవ్వు ఆహారం మానసిక ఒత్తిడి, నిద్రలేమి, షుగర్, బీపీ నియంత్రణలో లేకపోవడం వల్ల వస్తాయని చెప్పారు. షుగర్ (మధుమేహం) వ్యాధి విషయంలో సరైన ఆహారం, నియమిత వ్యాయామం, బరువు నియంత్రణ, వైద్యుల సలహా మేరకు మందులు వాడడం ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చని అవగాహన కల్పించారు. ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకుంటే భవిష్యత్తులో వచ్చే సంక్లిష్ట సమస్యలను నివారించవచ్చని సూచించారు.ఈ శిబిరం కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులను ముందుగానే గుర్తించి నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్య బృందం, స్వచ్ఛంద సేవకుల సహకారం విశేషమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు మరింత సేవ చేయాలని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం సంకల్పించింది. మొత్తానికి, పలమనేరు పట్టణంలో నిర్వహించిన ఈ ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు.ఆరోగ్యమే నిజమైన సంపద అనే సందేశాన్ని ప్రజలకు చేరవేసిన సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇదొక సువర్ణ అవకాశం

- మార్కెట్ కు ఆదాయంతో పాటు మంచి పేరు తెద్దాం
- ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులతో పాటు వైద్య శిభిరాల నిర్వహణ
- పాలక వర్గ సమావేశంలో ఏ.ఎం.సి చైర్మన్ రాజన్న

పలమనేరు, మేజర్‌న్యూస్: పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో ప్రస్తుతం పని చేయడం మన అందరి అదృష్టమని ఇదొక సువర్ణ అవకాశంగా ఏ.ఎం.సీ చైర్మన్ రాజన్న పేర్కొన్నారు.ఆ మేరకు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆశయాలు, ఆదేశాలకు అనుగుణంగా ఈ మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయిలో మంచి పేరును తీసుకొచ్చేందుకు అధికారులతో కలిసి పని చేద్దామని కోరారు. పట్టణ సమీపంలోని కేటల్ ఫామ్ వద్ద ఏర్పాటు కానున్న మోడల్ మార్కెట్ మన హయాంలో రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని భవిష్యత్ లో ఎంతోమందికి ఉపాధిని ఇవ్వనున్న ఈ మార్కెట్ ఆదాయాన్ని పెంచే మార్గాలను చేయడంతో పాటు మంచి పేరును తీసుకొద్దామని కోరారు. అందులో భాగంగా పలమనేరు మార్కెట్ యార్డ్ ఆవరణలోని చింతపండు మండీల సమీపంలో రూ.10 లక్షల వయ్యంతో మరుగుదొడ్లు నిర్మాణం, వీ.కోట ఉప మార్కెట్ నందు రూ. 49 లక్షలతో ఏడు వాణిజ్య సముదాయ గదుల నిర్మాణానికి అంచనాలు వేసి మార్కెటింగ్ శాఖ కమిషనర్ కు పంపడం జరిగిందని వివరించారు. అదేవిధంగా త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వెటర్నరీ హెల్త్ క్యాంప్స్ ను ఏర్పాటు చేయించనున్నట్లు చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దిలీప్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు సెక్రటరీ సంజీవ్ కుమార్ తో పాటు జ్ఞానంబ, భార్గవ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

కొలకలూరి పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం

పలమనేరు, మేజర్ న్యూస్: హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి జరిగిన కొలకలూరి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో కవి, రచయిత, విమర్శకులు పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి 'ఏకలవ్య కాలనీ ఎరుకల జీవన గాథలు' కథా సంపుటికి గాను కొలకలూరి భాగీరథి కథానిక పురస్కారాన్ని అందుకున్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం. కుమార్, తెలుగు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదొండ నిత్యానందరావు,శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్, ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య కొలకలూరి మధు జ్యోతి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో కొలకలూరి భాగీరథి కథానిక పురస్కారాన్ని శ్రీమతి స్వర్ణ కిలారి, కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారాన్ని బి.నాగ శేషు, శ్రీ కొలకలూరి రామయ్య విమర్శనా పురస్కారాన్ని కెంగార మోహన్ ,ఎంవి రామిరెడ్డి అందుకున్నారు. ఈ సాహిత్య కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తదితర రచయితలు పాల్గొన్నారు.ఎరుకల జీవితాల్లోని జీవన వాస్తవికతని, ఉద్వేగాలను, సంఘర్షణలను కళ్ళకు కట్టినట్టుగా తన కథల్లో పలమనేరు బాలాజి చిత్రీకరించారని సాహితీవేత్తలు ప్రశంసించారు.

నేడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు అని తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కాశ్రమం రమేష్ ఒకపక్కనలో తెలిపారు. టైలర్స్ డే సందర్భంగా కోర్టు వద్ద గల టైలర్స్ భవనం వద్దకు విచ్చేస్తున్నారు. 8 వవార్డు షిరిడి సాయిబాబా ఆలయంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్లమెంట్ , పట్టణ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

వాహన డీలర్లతో సమావేశమైన ఆర్టీవో కొర్రపాటి మురళీమోహన్

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్: స్థానిక ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో శుక్రవారం రవాణా రవా నేతర వాహన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన తాత్కాలిక శాశ్వత రిజిస్ట్రేషన్ సంబంధిత ఫీజులను అధికంగా వసూలు చేస్తున్నారని వస్తున్నా పలు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ తాత్కాలిక శాశ్వత రిజిస్ట్రేషన్ సంబంధిత ఫీజుల పట్టి ప్రతి డీలరు వారి ప్రాంగణాల్లో ప్రదర్శించవలసిందిగా తెలియజేశారు. విచ్చేసిన వాహన కొనుగోలు దారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని మరియు వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. వాహనాలకు సంబంధించి ఫ్యాన్సీ నెంబర్ల ప్రక్రియను కూడా వివరంగా తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఆటో రిక్షా సంబంధిత డీలర్లు వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే వాహనానికి సంబంధిత పర్మిట్ కాల వ్యవధి ఐదు సంవత్సరాలు ఉంటుందని ఆ పర్మిట్ విధిగా ఆటో రిక్షా యజమానులు తీసుకోవాలని తప్పనిసరిగా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. శ్రీకాళహస్తి మోటార్ వాహనాల తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ డీలర్ వద్దే కొనసాగుతున్నప్పటికిని ఇంకా వాహన సంబంధిత పత్రాలని వాహన్ వెబ్సైట్ లో తప్పుగా పొందుపరుస్తున్నారని తెలియజేశారు. పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ నైపుణ్యం గల సిబ్బందిని నియమించుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పొరపాట్లు జరక్కుండా చూసుకోవాలని తెలిపారు. మోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహన చాసిస్ నంబర్ ఫోటోలను వాహన కొనుగోలుదారితో ఉన్న ఫోటోలను తగు రీతిలో వెబ్సైట్లో పొందుపరచాలని తెలియజేశారు. పరిపాలన అధికారి విజయకుమార్ మాట్లాడుతూ డీలర్ ఆథ రైజేషన్ లేకుండా వాహనాలకి టెంపరరీ రిజిస్ట్రేషన్ ఇవ్వరాద న్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ ఏ టి ఐ కే ఏ , స్వర్ణ లత, పరిపాలన అధికారి విజయ ప్రశాంతి జిల్లాలోని డీలర్లు పాల్గొన్నారు.

ప్రజా సేవ చేయడమే ఎమ్మెల్యే విజయ్ శ్రీ లక్ష్యం

పెళ్లకూరు, మేజర్‌న్యూస్: ప్రజా సేవ చేయడమే సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘోర ఓటమి పాలైనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ పూర్తి బాధ్యతలను ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం కు అప్పగించార న్నారు. వైసీపీ హయాంలో అయన ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకుంటూ 2024 ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో గెలుపే ద్యేయంగా పని చేయాలని కంకణం కట్టుకొని సూళ్లూరుపేట నియోజకవర్గం మొత్తం తిరిగి ఇందులో భాగంగా పెళ్లకూరు మండలంలోని ప్రతి నాయకుడిని కార్యకర్తని కలిసి నేనున్నా అంటూ భరోసా ఇస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసారన్నారు. గతంలో వైసీపీ భారీ మెజారిటీ ని టీడీపీ ఎలా పూడ్చగలదు ఇది సాధ్యమేనా అని పలువురు విమర్శలు చేశారన్నారు. 2024 ఎన్నికల తరుణంలో సీయం నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ ను మహిళలకు ఇవ్వాలని యువతకు ఇవ్వాలని డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నెలవల విజయ్ శ్రీ కి ప్రజా సేవ చేస్తుందన్న నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె ఐన ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ ఎలాగైన గెలిపించాలని నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేసి భారీ మెజారిటీ తో గెలుపు గుర్రాలు ఎక్కించరన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గానికి మళ్ళీ పూర్వ వైభవం తీసుకోచ్చి టీడీపీ జెండాను రెపరెపలాడించిందన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తుందన్నారు. తండ్రి రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి గనుక ఆయన సూచనలు సలహాలు తీసుకోవడంతో తప్పు ఏముందని ప్రశ్నించారు. అదేవిదంగా రానున్న స్థానిక సంస్థలు,పంచాయతీ ఎన్నికల్లో గెలుపే దిశగా పయనిస్తూ మండలంలో టీడీపీ అంటే ఏమిటో తెలిసేలా చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు,నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి,సన్నారెడ్డి వేణురెడ్డి,సత్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ నిధులతో పలు పంచాయతీల్లో బోరుబావులు

సత్యవేడు, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని పలు పంచాయతీలలో జిల్లా పరిషత్ నిధులతో బోర్లు వేసి మోటార్లు బిగించారు. ఇందులో భాగంగా శుక్రవారం కొత్తమారికుప్పం చెల్లాతమ్మ దేవాలయానికి సమీపంలో స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి నూతన బోర్ బావికి సంబంధించి డ్రిల్లింగ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి విజయలక్ష్మి మండలంలో రేపల్లెవాడ,దాసుకుప్పం,ఏయం పురం, కొత్తమారికుప్పం గ్రామ వాసులకు తాగునీటి వసతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో అదనపు బోర్లను వేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క బోర్ బావి మోటారు బిగింపు కోసం జడ్పీ నిధులు మూడు లక్షల రూపాయలు చొప్పున నాలుగు పంచాయతీలకు 12 లక్షలు మంజూరు అయిందన్నారు. త్వరలోనే వేసిన బోరు బావులకు విద్యుత్ మోటార్లు బిగించి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడా కూడా తాగునీటి ఎదురు లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలో భాగంగా బోర్ బావులకు నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆమె గుర్తు చేశారు. ఒకవేళ నీటి ఎద్దడి తలెత్తునున్న గ్రామాలను సంబంధిత అధికారులు గుర్తిస్తే కొత్తగా బోర్ బావులు తవ్వడానికి నిధులను మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అమాస్ రెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు ప్రతాపరెడ్డి,రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి,శ్యాం ప్రసాద్ రెడ్డి, దేవేంద్ర,ఎన్ ఆర్ అగ్రహారం నారాయణ, కాలమనాయుడుపేట సుబ్రహ్మణ్యం, పేరడం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ గారి జీవన ధార ఫౌండేషన్ సహకారంతో మహిళకు వీల్ చైర్ వితరణ

పలమనేరు, మేజర్ న్యూస్: కృష్ణమ్మ గారి జీవనధార ఫౌండేషన్ సహకారంతో రూరల్ మండలంలోని తవడపల్లి గ్రామానికి చెందిన పవిత్రమ్మకు డాక్టర్ జనార్ధన్ వీల్ చైర్ ను వితరణంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమ్మ గారి జీవనధార ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర స్వచ్ఛంద సంస్థల దినోత్సవంగా సంస్థ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇంకను పేద ప్రజలకు ఆరోగ్యపరంగా తమ సంస్థ ద్వారా సేవలు అందిస్తామన్నారు. అనంతరం శివాలయ చైర్మన్ మురళీకృష్ణ, బ్రహ్మయ్య, పుష్పాల వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ మురళీకృష్ణ, బ్రహ్మయ్య, కోటి, పుష్పాల వెంకటేశ్వర్లు, చరణ్,మొగిలప్ప, రమేష్, వరదరాజులు, లక్ష్మీనారాయణ, రంగనాయకులు, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

వేగుళ్ళ లీల కృష్ణని స్వాగతం పలికిన డాక్టర్ సుభాష్ రాజా

కుప్పం,మేజర్ న్యూస్: జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి కుప్పం విచ్చేసిన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త వేగుళ్ళ లీల కృష్ణని జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సుభాష్ రాజా మర్యాద పూర్వకంగా కలిసి జనసేన పార్టీ తరపున ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏబిపి కన్స్ట్రక్షన్ చైర్ పర్సన్ అరుణ్,,రమేష్ ,రాష్ట్ర కార్యదర్శి వామన మూర్తి, చంద్రు , మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , ఐటి వింగ్ మధు, జిల్లా కార్యదర్శి రామూర్తి , మండల కార్యదర్శి గణేష్, ప్యాక్ట్స్ డైరెక్టర్ హరి, ధనుష్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్చి 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాలు

- మార్చి 13న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం
- మార్చి 16న అంకురార్పణ

తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 13న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 16న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. వాహన సేవలు ప్రతిరోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8:30 గంటల వరకు నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు

తేదీ :17-03-2026 ఉదయం -- ధ్వజారోహణం (ఉదయం 8 నుండి 9 గంటల వరకు, మేష లగ్నంలో) రాత్రి -- పెద్దశేష వాహనం 18-03-2026 ఉదయం -- చిన్నశేష వాహనం రాత్రి -- హంస వాహనం 19-03-2026 ఉదయం -- సింహ వాహనం మధ్యాహ్నం - ఉగాది ఆస్థానం (మ. 3 నుండి 4 గంటల వరకు) రాత్రి -- ముత్యపుపందిరి వాహనం. 20-03-2026 ఉదయం -- కల్పవృక్ష వాహనం రాత్రి -- సర్వభూపాల వాహనం 21-03-2026 ఉదయం -- పల్లకీ ఉత్సవం రాత్రి -- గరుడ వాహనం (రా.7 నుండి 11 గంటల వరకు) 22-03-2026 ఉదయం -- హనుమంత వాహనం మధ్యాహ్నం - వసంతోత్సవం (మ. 3 నుండి 4 గంటల వరకు) రాత్రి -- గజ వాహనం 23-03-2026 ఉదయం -- సూర్యప్రభ వాహనం రాత్రి -- చంద్రప్రభ వాహనం 24-03-2026 ఉదయం -- రథోత్సవం (ఉ.8.30 గంటలకు) రాత్రి -- అశ్వవాహనం 25-03-2026 ఉదయం -- చక్రస్నానం (ఉ.10 గంటలకు) రాత్రి -- ధ్వజావరోహణం.

బైక్ ప్రమాదానికి గురైన గిరిని పరామర్శించిన టిడిపి పార్టీ శ్రేణులు

సత్యవేడు, మేజర్ న్యూస్: సత్యవేడు బిసి కాలనీకి చెందిన టిడిపి పార్టీ నాయకుడు బూతు ఇంచార్జ్ గిరికి బైక్ ప్రమాదం జరగడంతో మోకాలు తీవ్రంగా దెబ్బతింది విషయం తెలుసుకున్న టిడిపి పార్టీ నాయకులు శుక్రవారం నాడు గిరిని పరామర్శించి అతనికి పండ్లు స్నాక్స్ అందజేశారు. అన్ని విధాల అండగా ఉంటామని మీ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలంటూ గిరి కి భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో టిడిపి పార్టీ మండల కార్యదర్శి శివయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య ,వాసు ,మాజీ ఎంపీటీసీ రాదన్న ,వార్డు నెంబర్ కోనయ్య,బూత్ ఇంచార్జ్ మౌనరాజ్,యూనిట్ ఇంచార్జ్ దావూద్ , నాయకులు రాంబాబు ,వేలాయుధం ,కిషోర్ ,తదితరులు ఉన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటిలిజెంట్ పై అవగాహన కార్యక్రమం

పలమనేరు, మేజర్ న్యూస్: స్థానిక ఎస్. వి.సి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ కే పి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్(అనంతపురం) వారి సహకారంతో పిఎం యు ఎస్ హెచ్ ఎ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ అనే అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశులు మాట్లాడుతూ.... ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ నేటి సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌడేపల్లి సిఐ, సాయి ప్రసాద్, పలమనేరు సిఐ మోహన్ రెడ్డి, వారు మాట్లాడుతూ.... డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సైపర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎల్ ఆర్ కంపెనీ నుండి రిసోర్స్ పర్సనల్ గా సుభాష్ చంద్ర బోస్, కీర్తనలు పాల్గొని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ అసవర్తనాలు మెషిన్ లెర్నింగ్ డేటా, అనలాటిస్ పరిశ్రమలో ఏ × వినియోగం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నందీశ్వరయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ బెనజీర్, డాక్టర్ ఇ వాసు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు మండలంలో ఆర్వో ప్లాంట్లు ప్రారంభం

తొట్టంబేడు, మేజర్‌న్యూస్: మండలంలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే సూచనలు ప్రకారం ఈ కార్యక్రమానికి హాజరైన బొజ్జల బృందమ్మ రిషిత రెడ్డి ప్లాంట్లనుఅధికారికంగా ప్రారంభించారు. గ్రీన్ ప్యానెల్, ప్రభుత్వం గ్రామస్తులు సహకారంతో ఈ ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు నిర్మించబడ్డాయి. శుద్ధమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. కింది ప్రాంతాల్లో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు ప్రారంభించారు. దయనేడు గ్రామం,చిన్న సింగమల గ్రామం సంబయపాలెం, ఎల్ఐసి కాలనీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, గ్రీన్‌ప్యానెల్ ఆధ్వర్యంలో గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్మించిన ఈ ప్లాంట్లు స్థానిక ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రీన్ ప్యానెల్ మణికంఠ ఎంపీడీవో సురేంద్రబాబు ఆఫీసర్ సౌమ్య నాగరాజ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పందుల వేటగాళ్లపై చర్యలు తీసుకోండి

పెళ్లకూరు, మేజర్‌న్యూస్: పందుల వేటగాళ్లపై విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని అర్ధమాల గ్రామానికి చెందిన ప్రజలు కోరుతున్నారు. పందుల వేటగాళ్లు మెయిన్ విద్యుత్ తీగలతో పందులను చంపడంతో గ్రామంలో విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. అదేవిదంగా ఆ విద్యుత్ తీగల రైతులు విద్యుత్ షాక్‌కు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి వేటగాళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మినా తాగిన తాటతీస్తాం

వారి జీవితం జైలుకే పరిమితం - ఎస్ఐ సుమన్

ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో ఎస్ఆర్ పురం మండలం ఎయం పురం ఆది ఆంధ్ర వాడ గ్రామంలో ఎస్సై సుమన్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఆర్ పురం మండల ఎస్సై సుమన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మిన తాగిన తాటతీస్తాం... వారి జీవితం జైలుకే పరిమితం అవుతుందని ఎస్సై ఘాటుగా హెచ్చరించారు . గ్రామాల్లో గంజాయి, నాటు సారా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు అలాగే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు, గ్రామాల్లో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టాలకు వ్యతిరేకంగా ఏదైనా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అలాగే గ్రామాల్లో ప్రశాంతత వాతావరణంతో మెలగాలని అప్పుడే మీ పిల్లలు ఉన్నత స్థితికి ఎదగగలరని తెలిపారు.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే వారి జీవితం ఓ కొత్త బంగారం లోకంలో ఉంటుందని విద్యార్థులకు సలహాలు సూచనలు కల్పించారు. అలాగే గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే 9440900692 నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దొరై రాజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

శాంతిపురం, మేజర్‌న్యూస్: శాంతిపురం మండలం తులసి నాయన పల్లి వద్ద గల ఏపీ ఆదర్శ పాఠశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి.కె.విలత తెలిపారు.ఈ సందర్భంగా ప్రవేశ అర్హతలు గురించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వయస్సు ఓసి, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2014 నుండి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2012 నుండి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని ప్రభుత్వం లేదా ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-2025 మరియు 2025-2026 విద్యా సంవత్సరంలో నిరవధికంగా ఐదవ తరగతి వరకు చదివి ఉండాలని తెలియజేయడం జరిగింది. ఆసక్తి కలిగిన విద్యార్థులు 23-2-2026 నుండి 31-3-2026 వరకు ఇంటర్నెట్ కేంద్రాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఓసి, బీసీ విద్యార్థులు 200 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 125 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు. 12-4-2026 ఏపీ ఆదర్శ పాఠశాల నందు పరీక్ష జరుగుతుందని, వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పించడం జరుగుతుంది. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ ను 8121848347 సంప్రదించాలని తెలియజేశారు.

ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించే విధానం అమలు చేయాలి
టైమ్ స్కేల్ ఉద్యోగులను సర్వీస్ ఆధారంగా రెగ్యులరైజ్ చేయాలి
రాష్ట్రంలోని బోధనేతర సిబ్బంది సమస్యలపై
ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రభుత్వానికి వినతి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఆల్ యూనివర్సిటీ బోధనేతర ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఆల్ యూనివర్సిటీ బోధనేతర ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తి లను వేరువేరుగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి ఎన్.సుబ్రహ్మణ్యం నాయకత్వంలో ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. అలాగే పలు ముఖ్య డిమాండ్లను ఈ బృందం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇందులో ప్రధానంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్-టీచింగ్ ఉద్యోగులకు ప్రస్తుతం గ్రాంట్ ఆధారంగా కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న విధంగా 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించే విధానం అమలు చెల్లించాలని,టైమ్ స్కేల్, ఎన్ఎంఆర్‌గా పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, టైమ్‌స్కేల్ ఉద్యోగులను సర్వీస్ ఆధారంగా రెగ్యులరైజ్ చేయాలని, ఎన్ఎంఆర్‌గా పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేల్‌ను అమలు చేయాలని, పెండింగ్‌లోని మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, ఇలా పలు అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బోధనేతర సిబ్బంది సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులు ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. వీరితోపాటు ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, డివి రమణను కలసి విశ్వవిద్యాలయాలలో సమస్యలను వివరించి ఆల్ యూనివర్సిటీ బోధనేతర ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఏపీఎన్జీవో అసోసియేషన్‌లో సభ్యత్వం కల్పించాలని అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విద్యాసాగర్ మీరు కూడా మాలో భాగమే అంటూ సానుకూలంగా స్పందించి సభ్యత్వం కల్పించేందుకు అంగీకరించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన ఎం.అనుపమ

నగరి, మేజర్‌న్యూస్: నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధిలోనూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించడంలో రెవెన్యూ యంత్రాంగం కీలకపాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న మాంగాడు, వి.కె.ఆర్.పురం, కోసలనగరం పారిశ్రామిక వాడల అభివృద్ధికి రెవిన్యూ పరంగా ఉన్న పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

కూటమి పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్ధశ

నగరి, మేజర్‌న్యూస్:ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కృషితో నగరి నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణం పనులు వేగవంతం నగరి మండలం ఐనంబాకం ఎస్టీ కాలనీ నుండి జి.ఎన్‌కండ్రిగ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణంకు రూ.30లక్షలు నిధులు మంజూరు చేయించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.. శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు.

ప్రతి రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి

రొంపిచెర్ల-మేజర్‌న్యూస్: మండలంలోని బండకిందపల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో జరిగిన ఫార్మర్స్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు 51072 రైతులు ఇంకా నమోదు చేసుకోలేదని తెలిపారు. ఈ రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ క్రింద ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా ఆదేశించారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన రైతులు మాత్రమే భవిష్యత్తులో ప్రధానమంత్రి కిసాన్, అన్నదాత సుఖీభవ ఆర్థిక ప్రయోజనం, ఎరువులు ఇతర ప్రభుత్వ పథకాలను పొందగలరు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి రైతు తమ పంటను ఈ నమోదు చేసుకోవలసినదిగా ఆయన సూచించారు. పంట రుణాలు, పంట నష్టం రైతులు పొందాలంటే ఈ పంట నమోదును ప్రామాణికంగా తీసుకుంటారని కావున ప్రతి ఒక్కరూ ఈ పంటను నమోదు చేసుకోవాలని కోరారు. మొత్తం 375010 ల్యాండ్ పార్సెల్స్ ఉండగా అందులో ఇప్పటివరకు 357352 సమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి ఒక్క రైతు ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ చేసుకుని రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పథకాలు ఈ సంఖ్య ఆధారంగానే రైతులు పొందుతారని పేర్కొన్నారు. ఉబెరైసేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ ఫామ్ మిషనరీ ద్వారా క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్ర సేవలు అందుబాటులో ఉంటాయని ఈ యాప్ ద్వారా సర్వీస్ ప్రొవైడర్ రైతు కోరిన సమయంలో కూలీల అవసరం లేకుండా డ్రోన్ మరియు యంత్ర పరికరాల సేవలు పొందవచ్చని తెలిపారు. ఈయాప్ వివరాలకు రైతు సేవాకేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా సూచించారు. అనంతరం ఎరువుల వాడకంపై ఏసమయంలో ఎంత మోతాదులో వాడాలో రైతులకు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఏడిఏ శివకుమార్, మండల ఏవో శ్రావణి, డిఏఓ కార్యాలయ ఏవో శ్రీకాంత్ రెడ్డి, ఏఈఓ ఖాదరవల్లి, విహెచ్ఏ తిరుమల, ఎంపీఈవో హేమ పాల్గొన్నారు.

నేషనల్ ప్రోటీన్ డే సందర్భంగా సమావేశం

శాంతిపురం, మేజర్‌న్యూస్: ఐబి గ్రూప్ ఆఫ్ కంపెనీ శాంతిపురం మండలం దండికుప్పం గ్రామంలో, గ్రామ సచివాలయంలో ప్రోటీన్స్ డే సందర్భంగా రైతులు వివిధ రకాల ప్రజల మధ్యలో సమావేశం ఏర్పాటు చేసి ప్రోటీన్స్ గురించి పూర్తి వివరాలు తెలియజేశారు గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు లెక్కల మునిరెడ్డి ప్రోటీన్ డే గురించి చాల చక్కగా గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐబి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు చింతమాను చంద్రశేఖర్ పాల్గొన్నారు వారితోపాటు గ్రామ పెద్దలు సర్పంచ్ పుష్ప చక్రపాణి రెడ్డి దండికుప్పం, వైస్ సర్పంచ్ జ్ఞానేంద్ర గౌడ్ , మునిరెడ్డి జయరామకృష్ణ రెడ్డి, గజేంద్ర రెడ్డి, ఏకాంతరెడ్డి, మనోహర్ రెడ్డి, సురేష్ బాబు మాజీ ఎంపీటీసీ, పాలు సుధాకర్ , వెంకటరత్నం , విజయ్ కుమార్ , జయప్ప, రఘువీరారెడ్డి,సచివాలయల సిబ్బంది, వీఆర్ా సిబ్బంది గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

మైక్రో గ్రీన్ సాగులో విద్యార్థులకు శిక్షణ

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి: పట్టణం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం పీఎం ఉష పథకంలో భాగంగా ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో మైక్రో గ్రీన్ కల్టివేషన్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ మైక్రో గ్రీన్స్‌లో ఇతర మొక్కల కంటే అపరమితమైన విటమిన్స్, మంచి పోషకల విలువుల ఉంటాయన్నారు. ఇవి నేటి జీవనశైలిలో పోషకాల లోపాలను భర్తీ చేస్తాయని తెలిపారు. కళాశాలలో సైన్స్ విభాగ విద్యార్థులకు రెండురోజుల పాటు శిక్షణ నిర్వహించి వారికి మైక్రో గ్రీన్స్ సాగులో మెళకువలను నేర్పించనున్నట్లు పోగ్రామ్ కోఆర్డినేటర్ శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరీస్ ఆగ్రో సంస్థ ప్రతినిధి నాగేశ్వరరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మహేష్ రెడ్డి

కార్వేటినగరం : మేజర్‌న్యూస్: రాష్ట్ర రెడ్డి సంఘం ఐటి విభాగ సహాయ కార్యదర్శిగా జి మహేష్ రెడ్డిని,రాష్ట్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి నియమక ఉత్తర్వులు జారీ చేశారు. సమాజం పట్ల అంకిత భావంతో మన రెడ్డి సామాజిక వర్గ అభివృద్ధికి వీరు చేస్తున్న కృషిని అభినందించారు. అదే విధంగా సంఘం బలపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ పదవి వచ్చినందుకు రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సంఘం కోసం నిరంతరం కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పాల్గొన్నారు.

కొటేషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కుప్పం,మేజర్ న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం – ఉషా నిధులతో ఏర్పాటు చేయబోయే కంప్యూటర్ ల్యాబ్ కు అవసరమైన విద్యుదీకరణ ఏర్పాటుకు ఆసక్తిగల ప్రభుత్వం ఆమోదించిన సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.బి ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎలెక్ట్రిఫికేషన్‌కు సంభదించిన కొటేషన్ ఫార్మ్ ప్రిన్సిపాల్ దగ్గర తేది 02.03.2026 తేదీనుండి తేది 11.03.2026 వరకు ఇవ్వబడును అని తెలిపారు.పూర్తి చేసిన కొటేషన్ ఫార్మ్ సీల్డ్ కవర్లులో, ప్రిన్సిపాల్ చేంబర్స్ నందు ఉంచబడ్డ సీల్డ్ బాక్స్ నందు తేదీ 11.03.2026 సాయంత్రం ఐదు గంటల లోపల వెయ్యవలెను అని తెలిపారు.12.03.2026 తేది ఉదయం 11.00 గంటలకు స్టాఫ్, కొటేషన్ వేసిన వారి సమక్షములో తెరువబడునున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు పూర్తి చేయవలసి ఉంటుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 7619380767 ఫోన్ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చునని సూచించారు.

టిటిడి ఆధీనంలోకి శ్రీ అభయ అనుగ్రహ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా, నాయుడుపేట మండలం, తిమ్మజికండ్రిగ గ్రామంలోని శ్రీ అభయ అనుగ్రహ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయాన్ని టిటిడిలోకి విలీనం చేసుకునే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆలయ ధర్మకర్త కే.నరసింగా రావు గ్రామస్థులు ఆలయానికి సంబంధించిన రికార్డులను టీటీడీ అధికారులకు అందించారు. తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయ సముదాయంలో ఈ ఆలయాన్ని చేర్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి సూపరింటెండెంట్లు జ్ఞానప్రకాష్, ముని కుమార్, రాజేష్, ఆలయ అధికారులు మహేష్, రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

లారీ ఢీకొని ద్విచక్ర వాహనాలు తీవ్ర గాయాలు

శాంతిపురం, మేజర్‌న్యూస్: గురువారం రాత్రి సుమారు 9.30గంటల ప్రాంతంలో శాంతిపురం పట్టణం మండలం, జాతీయ రహదారి 42 కుప్పం–పలమనేరు ప్రధాన రహదారి లోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద లారీ ఢీకొని ద్విచక్ర వాహనానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక సమాచారం మేరకు వాహనాన్ని వేగంగా నిర్లక్ష్యంగా నడిపి, ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు, కుప్పం నుండి పలమనేర్ వైపు వెళ్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ వెహికల్ వాహనాన్ని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో, మోటార్ సైకిల్ నడుపుతున్న లోకేష్ రెడ్డి రోడ్డుపై పడి, అతని శరీరంపై రక్తస్రావం జరిగింది. అతన్ని వెంటనే కుప్పంలోని పిఈఎస్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాళ్ళబూదుగురు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్తున్నట్టు తెలిపారు.

జన సైనికులతో నాదెండ్ల మనోహర్ ఆత్మీయ సమావేశం

పార్లమెంట్ పరిధిలో సభ్యులందరూ హాజరుకండి

జనసేన తిరుపతి నగర అధ్యక్షుడు రాజారెడ్డి పిలుపు

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: ఈనెల 28వ తేదీ ఆదివారం స్థానిక రేణిగుంట రోడ్డులోని కెఎస్ఆర్ కళ్యాణమండపం నందు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించే జనసైనికుల ఆత్మీయ సమావేశానికి తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన తిరుపతి నగర అధ్యక్షుడు రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన "ఉద్యమి"సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభమైందని,రాష్ట్రవ్యాప్తంగా కేవలం మూడు గంటల్లో 90 వేలకు పైగా సభ్యులు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరగడం శుభపరిణామం అన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ప్రజలకు జనసేన పార్టీపై నమ్మకం,అధినేత పవన్ కళ్యాణ్ పై అభిమానం పెరుగుతోందని అన్నారు.జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ రెండు రోజుల పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లా, తిరుపతి జిల్లాకు రావడం జరిగిందన్నారు. రేణిగుంట రోడ్ లోని కె ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చిన సభ్యులతో తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర హస్తకళా అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం సభ్యులందరికీ భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.కావున ఈ సమావేశానికి తిరుపతి నియోజకవర్గ పార్లమెంట్ నియోజకవర్గ జనసైనికులు అందరూ తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో జనసైనికులు బాబ్జి,సుమన్ బాబు, దినేష్ జైన్, సుధాకర్,రాజేష్, ఆచారి, శ్రావణ్,సుజిత్,పవన్ పాల్గొన్నారు.

పరశురామేశ్వరస్వామి సేవలో జబర్దస్త్ రాకేష్

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం గుడిమల్లం క్షేత్రంలో వేంచేసి ఉన్న పరశురామేశ్వర స్వామిని ప్రముఖ జబర్దస్త్ హాస్య నటుడు రాకేష్, ఆయన సతీమణి సుజాత జోర్దార్ సుజాత శుక్రవారం దర్శించుకున్నారు. స్వామి దర్శనార్థం విచ్చేసిన ఈ సెలబ్రిటీ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లింగాకృతిలోని పరశురామేశ్వర స్వామి వారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం పలకగా, ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి కలిసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. రాకేష్ మాట్లాడుతూ అత్యంతపురాతనమైన, చారిత్రక విశిష్టత కలిగిన గుడిమల్లం క్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం వల్లే అధికంగా అగ్ని ప్రమాదాలు

సత్యవేడు, మేజర్‌న్యూస్: సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం వల్లే అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్నిమాపక స్టేషన్ ప్రధాన అధికారి రాజయ్య చెప్పారు. శుక్రవారం

దాసు డిగ్రీ కళాశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సుతో పాటు మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాద స్టేషనరీ రాజయ్య మాట్లాడుతూ ముఖ్యంగా షార్ట్ సర్క్యూట్లు, నిప్పుతో పడేసిన సిగరెట్లు, గ్యాస్ లీకేజీలు వంటివి అగ్ని ప్రమాదాలు సంభవించడానికి కారణమన్నారు. అగ్ని ప్రమాదాలను దీటుగా ఎదుర్కోవాలంటే అగ్నిమాపక నిరోధ పరికరా లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పరందాం, అధ్యాపకులు భాస్కర్, పళని, ఈశ్వరన్, ఆయులు, భారతి,అపర్ణ, భానుప్రియ, సూర్య, ప్రియాంక, శ్రీనిత్య, తేజ, అగ్నిమాపకసిబ్బంది మోహన్‌జయకుమార్, కృష్ణయ్య, మునిప్రతాప్, నరేంద్ర, శ్రీనివాసులు, అమర్నాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షల విధుల కేటాయింపులలో అసంబద్ధత తొలగించాలి

చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: 10వ తరగతి పరీక్షలలో ఉపాధ్యాయులకు కేటాయించిన ఇన్విజిలేషన్ డ్యూటీలలో అసంబద్ధత తొలగించాలని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు చిత్తూరు జిల్లా విద్యాశాఖ ఏడి2 వెంకటేశ్వరరావుకి జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఆయన మాట్లాడుతూ మార్చి నెల 16వ తేదీ నుండి జరగబోవు 10వ తరగతి పరీక్షలలో ఉపాధ్యాయులకు కేటాయించిన ఇన్విజిలేషన్ డ్యూటీలలో అసంబద్ధత తొలగించాలని కోరుతూవినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని, పదవ తరగతి పరీక్షలకు కేటాయించిన డ్యూటీలలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్, సీనియర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చీఫ్‌గా నియామకాలు గతంలో ఇచ్చేవారని కానీ ప్రస్తుతం పాఠశాలవిద్యాశాఖ నుంచే నేరుగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కేటాయింపుల పేరుతో కమిషనర్ కార్యాలయం నుండి నేరుగా విధులు కేటాయించడం వల్ల పలు సమస్యలు ఏర్పడుతున్నదని తెలిపారు. జూనియర్ స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నవారికి చీఫ్‌గా నియమించి ఉన్నారని దీనివలన పరీక్షల నిర్వహణలో పలు సమస్యలు ఏర్పడవచ్చు అని తెలిపారు. కావున సర్వీసు సీనియర్ స్కూల్ అసిస్టెంట్లను డిపార్ట్మెంటల్ అధికారులుగా, సీనియర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను చీఫ్ లు గా నియమించాలని కోరడమైనది. కొన్ని పాఠశాలల్లో ఒకే పాఠశాల నుండి 50 శాతం కంటే ఎక్కువ మందికి విధులు కేటాయించి ఉన్నారని అలాంటి పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కష్టమవుతుందని తెలియజేశారు. కొంతమంది ఉపాధ్యాయులకు దూరప్రాంతాలకు విధులు కేటాయించి ఉన్నారని కావున కావున 30 కి. మీ కంటే ఎక్కువ దూరం డ్యూటీ పడిన వారికి మార్పు చేయాలని, 60 సంవత్సరములు పైబడిన వారు తీవ్ర అనారోగ్యం వివాహాలు మరియు ఇతర అత్యవసర సమస్యలు ఉన్నవారికి మినహాయింపు ఇచ్చే అధికారాన్ని జిల్లాల డీఈవోలుకు కల్పించాలని పైసమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరడమైనది. సంఘ నాయకులతో ఏడి 2 వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పై సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ద్వారా పాఠశాల విద్య కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాజులు రెడ్డి సంఘ నాయకులు, లక్ష్మీపతి సుబ్రహ్మణ్యం పిళ్ళై, గుణశేఖర్, రంగనాథం తదితరులు పాల్గొన్నారు.